జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 173 విశాఖపట్నం బుధవారం 09 మార్చి 2022 8 పేజీలు వెల : 5.00


# బ్రేక్ ద బయాస్

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన స్నేహ గ్రూప్





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్నేహ సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇన్ కం ట్యాక్స్ కమీషనర్ కోమలి కృష్ణ , విశిష్ట అతిధులుగా ప్రముఖ డాక్టర్ జలజ వెరోనికా , కటికల స్వర్ణలత ,స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ ముఖ్య అతిధి కోమలి కృష్ణ కూడా స్నేహ సంస్థల సభ్యురాలే అని తెలిపారు . 'బ్రేక్ ద బయాస్' అనేది దేశంలో రాజ్యాంగం ముందు రాజ్యాంగం తరువాత మహిళలకు కలిగిన హక్కులను నిశితంగా పరిశీలిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన మహిళలకు సమాన హక్కులు లభించాయన్నారు . ఒక మహిళ దేశ ప్రధానిగా ,రాష్ట్రపతి గా ఎన్నో పదవులు అలంకరించిందంటే అది రాజ్యాంగం చలవే అన్నారు . దేశాభివృద్ధి కొలవాలంటే స్త్రీల అభివృద్ధి ని బట్టి చూడాలని అంబేద్కర్ ఆనాడే చెప్పారన్నారు . (మిగతా 2లో..)

# సంగం బ్యారేజీకి గౌతమ్ పేరు

## ◆ఏపీ సీఎం వైఎస్ జగన్ కీలక ప్రకటన..
## ◆సంగం బ్యారేజ్ పేరు మారుస్తున్నట్లు అసెంబ్లీలో వెల్లడి

అమరావతి: ఇటీవల మృతి చెందిన ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించింది ఆంధ్రప్రదేశ్ శాసనసభ మరో ఆరు వారాల్లో పూర్తయ్యే సంగం బ్యారేజ్‌కు గౌతమ్ పేరు పెడుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. సంగం బ్యారేజ్‌ను మేకపాటి గౌతమ్ సంగం బ్యారేజ్‌గా వ్యవహరిస్తామని చెప్పారు. గౌతమ్‌రెడ్డి భౌతికంగా లేకపోయిన ఆయన కలలు, ఆకాంక్షలను కచ్చితంగా నెరవేరుస్తామన్నారు సీఎం జగన్. గౌతమ్ తండ్రి కోరిక మేరకు.. ఉదయగిరిలోని కాలేజ్‌కు కూడా గౌతమ్ పేరు పెట్టి.. వ్యవసాయ, హార్టికల్చర్ కోర్సులను ప్రవేశపెడుతామన్నారు. అలాగే వెలిగొండ ప్రాజెక్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయడంతో పాటు.. ఉదయగిరిలోని డిగ్రీకాలేజ్‌ను కూడా అభివృద్ధి చేస్తామని సభలో ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. అంతకు ముందు మంత్రిగా గౌతమ్‌రెడ్డి సేవలను కొనియాడిన ఏపీ అసెంబ్లీ ఆయనకు ఘనంగా నివాళి అర్పించింది. 2 నిమిషాలు మౌనం పాటించిన తర్వాత అసెంబ్లీని ఎల్లుండికి వాయిదా వేశారు స్పీకర్ తమ్మినేని సీతారాం. గౌతమ్‌రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గౌతమ్‌రెడ్డి మృతి తనకు,పార్టీకి, రాష్ట్రానికి తీరని లోటు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రెండోరోజు (మిగతా 2లో..)





## అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు భారత్ గ్రీన్ సిగ్నల్..
## 27 నుంచే మొదలు

న్యూఢిల్లీ: కరోనా నుంచి దేశాలన్నీ దాదాపు బయటపడుతున్న వేళ అంతర్జాతీయ ప్రయాణికులకు భారత ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ నెల 27 నుంచి అంతర్జాతీయ ప్రయాణికుల విమానాలను నడవనున్నట్టు ప్రకటించింది.

# జగన్ ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లొచ్చు..

## సంచలన ప్రకటన చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు..



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికలు వస్తాయా? ఆ దిశగా ఏమైనా సంకేతాలు వస్తున్నాయా? ఏమో మరి.. రాష్ట్రంలో నేతల మాటలు చూస్తుంటే.. ఇలాంటి డౌట్లే వస్తున్నాయి మరి. ఏపీ రాజకీయాల్లో మరోసారి ముందుస్తు ముచ్చట హాట్‌టాపిక్‌గా మారింది. ముందస్తు ఎలక్షన్స్‌పై ప్రతిపక్ష నేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఇది కాస్తా.. పాలక, విపక్ష నేతల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. ఎప్పుడైనా ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నారంటూ బాంబు పేల్చారు టీడీపీ అధినేత చంద్రబాబు. రేపు ఎన్నికలొచ్చినా.. సిద్ధంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. ఏకంగా 160 సీట్లు సాధిస్తామంటూ ధీమా వ్యక్తం చేయడం రాజకీయంగా మరింత రచ్చ రేపింది. నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారి తీసింది. చంద్రబాబు, అచ్చెన్నాయుడు కలిసి తలకిందులుగా తపస్సు చేసినా 160 సీట్లు కాదుగదా ఉన్న 23సీట్లు కూడా టీడీపీ గెలవదన్నారు వైసీపీ ఎమ్మెల్యే రోజా. రోజా వ్యాఖ్యలకు ధీటుగా సవాల్ విసిరారు అచ్చెన్న. చంద్రగిరిలో రోజా రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని.. అక్కడ టీడీపీ గెలవకపోతే రాబోయే ఎలక్షన్స్‌లో తాను పోటీ చేయబోనని ప్రకటించారు. ముందస్తు ఎన్నికలు వస్తాయో, రావో తర్వాత విషయం.. ఈ అంశంలో టీడీపీ, వైసీపీ మధ్య ముదిరిన మాటల యుద్ధం ఏస్థాయికి చేరుతుందా? అనే ఉత్కంఠ మొదలైందిప్పుడు.

# ఎన్నికల ఫలితాల ముందు అఖిలేష్ సంచలన వ్యాఖ్యలు



లఖ్‌నవూ: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విడుదలకు రెండు రోజుల సమయం కూడా లేదు. అంతలోనే ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్. ఎన్నికల సంఘం అధికారులు కొందరు ఈవీఎం ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్నట్లు అఖిలేష్ ఆరోపించారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజే అఖిలేష్ ఈ ఆరోపణలు చేయడం మరింత ఆసక్తి రేపుతున్నాయి. వాస్తవానికి ఈసారి కూడా అధికారంలోకి రాదని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడించాయి.

# నివాస భవనాలపై 500 కేజీల బాంబులు వేసిన రష్యా..

## ఇద్దరు చిన్నారుల సహా 18 మంది మృతి



కీవ్: రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఉక్రెయిన్ నగరాలపై రష్యా బాంబుల వర్షం కురిపిస్తూనే ఉంది. తాజాగా సుమీ నగరంలోని నివాస భవనాలపై రష్యా దళాలు 500 కేజీల బాంబులు కురిపించాయని, ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా 18 మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ ఆరోపించింది. ఈ మేరకు ఆ దేశ సాంస్కృతిక, ప్రసారశాఖ మంత్రి ట్వీట్ చేశారు. రష్యా పైలట్లు గతరాత్రి మానవత్వానికి వ్యతిరేకంగా మరో నేరానికి పాల్పడ్డారని మంత్రి ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. వారు 500 కేజీల బాంబులను నివాస భవనాలపై విడిచిపెట్టారని అన్నారు. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా 18 మంది మరణించారని, అధికారులు ఈ విషయాన్ని ధ్రువీకరించారని తెలిపారు. చెర్నిహివ్‌లోనూ ఇలాంటి ఘటనే జరిగింది. అయితే, అది పేలకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రష్యా జారవిడిచిన బాంబు ఫొటోను ఉక్రెయిన్ విదేశాంగ వ్యవహారాల మంత్రి దిమిత్రో కులేబా షేర్ చేశారు. ఇది చాలా భయంకరమైన ఘటన అని, 500 కేజీల బాంబును రష్యా నివాస భవనాలపై వేసిందని, అయితే అది పేలలేదని అన్నారు. అమాయకులను మహిళలను, పురుషులు, చిన్నారులను చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రష్యా అనాగరిక చర్యల నుంచి తమను ప్రజలను రక్షించేందుకు సాయం చేయాలని వేడుకున్నారు. తమ గగనతలాన్ని మూసివేయడంలో సాయం చేయాలని, రష్యాపై యుద్ధం కోసం విమానాలు అందించాలని, ఏదో ఒకటి చేయాలని వేడుకున్నారు.

# ప్రత్యామ్నాయం లేకనే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం: మమత



కోల్‌కతా: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై టీఎంసీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రత్యామ్నాయం లేకనే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, బలమైన ప్రత్యామ్నాయం కనుక ఏర్పడితే ప్రజలు తప్పనిసరిగా బీజేపీని అధికారం నుంచి సాగనంపుతారని అన్నారు. టిఎంసీ సహా విపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఏర్పడాలని అన్నారు. మంగళవారంనాడు పార్టీ సంస్థాగత సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడారు. బీజేపీ సస్పెండెడ్ నేతకు టీఎంసీ పదవిటీఎంసీ చైర్‌పర్సన్‌గా మమతా బెనర్జీ గత నెలలో తిరిగి ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్ర కమిటీని కొత్తగా ఏర్పాటు చేశారు. ఇందులో తన విధేయులే ఎక్కువ మంది ఉండేలా చూసుకున్నారు. పార్టీ సీనియర్ నేతలు, యువ నేతలకు మధ్య విభేదాలు తలెత్తిన క్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీని మమతా బెనర్జీ పూర్తిగా ప్రక్షాళన చేశారు. పాతవారితో పాటు కొత్త తరం నేతలకు కూడా కమిటీలో చోటు కల్పించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సుబ్రత బక్షిని, సెక్రటరీ జనరల్‌గా పార్థ చటర్జీని నియమించారు. రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి అమిత్ మిత్రాతో సహా సుమారు 20 మంది ఉపాధ్యక్షులకు, 19 మంది రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను నియమించారు.


మనువాద రాజకీయ పార్టీలు
ఇచ్చిన ఎజెండా మీద
మన అభిప్రాయాలు తెలిపితే
భిన్నాభిప్రాయాలు వస్తాయి
మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చిన
కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే..
బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు
బహుజన రాజ్యాధికారం వస్తది.
పూలే అంబేడ్కర్
రాజ్యాధికార సమితి
(PARS)

# బ్రేక్ ద బయాస్








(మొదటి పేజీ తరువాయి)

స్నేహ మ్యాక్స్ ద్వారా 50 వేల కుటుంబాలను మనీ లెండర్ ల నుండి విముక్తి చేస్తున్నామన్నారు. పార్స్ అనే ఒక ఎన్ జి ఓ స్త్రీ లకు 50 శాతం వాటా అన్ని రంగాలలో ఇవ్వాలని అప్పుడే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తుందన్నారు .

**కోమలి కృష్ణ మాట్లాడుతూ**

మహిళలు కష్టపడి పని చేయాలని పనితనం విషయంలో పురుషులు మహిళలకు తేడాలేదని , ఆడ , మగ లా కాకుండా మనిషిగా చూసిన నాడే సమానత్వం సాధించుకున్నట్లు అని తెలిపారు . మహిళలు పడే కష్టమే పురుషులకు మహిళలకు సమానత్వం తెలిపేదిగా ఉంటుందన్నారు .

**డాక్టర్ జలజ వెరోనికా మాట్లాడుతూ**

గతం నుండి మన మహిళామణులు చేసిన పనులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మన యువ మహిళలు అభ్యున్నతి సాధించాలని అన్నారు . మహిళలు కుటుంబంలో , సమాజం లో నేడు అత్యున్నత పాత్ర పోషిస్తున్నారన్నారు.

**డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ**

న్యూయార్క్ లో ఒక గార్మెంట్ కంపెనీలో ఆడవాళ్లపై వివక్ష జరుగుతుంటే అక్కడి మహిళలు ఏకమైనప్పుడు పుట్టిందే నేటి మహిళా దినోత్సవం అన్నారు . అదే ఇప్పుడు ప్రపంచం మొత్తం మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు . రాజ్యాంగం వల్లనే మహిళలు ప్రముఖ పదవులు పొందారన్నారు .

**కటికల స్వర్ణలత మాట్లాడుతూ**

మహిళలందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు . ఆత్మవిశ్వాసం తో మహిళలు ముందుకెళ్లాలని , బాధలను లెక్కచేయకుండా ముందుకు సాగుతుండాలని అన్నారు . మహిళలు మంచి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటేనే పురుషులతో సమానంగా కష్టపడగలరని తెలిపారు .

**ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ**

ఆకాశంలో సగభాగమైన మహిళకు అందరం శుభాకాంక్షలు తెలపాలన్నారు . పార్స్ లో ప్రథమ సూత్రం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే అన్నారు . మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలన్నారు . రాజ్యాంగం అందరికి సమాన హక్కులు ఇచ్చిందని మరువొద్దన్నారు .

**ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ**

స్వాతంత్ర్యం రాక ముందు ఆడపిల్లలపై అనేక అఘాయిత్యాలు జరిగేవని రాజ్యాంగం వచ్చిన తరువాతే అందరికి సమాన హక్కులు అంబేద్కర్ కల్పించారన్నారు . ఆ హక్కులు నేటికీ అమలుకు నోచుకొకపోవడానికి కారణం ఆలోచించుకోవాలన్నారు . మహిళల సాధికారత మహిళలే సాధించుకోవాలన్నారు .

**కోలా జనార్దన్ మాట్లాడుతూ**

నేటి పోరాటాలే రేపటి రాజ్యాధికారం అన్నారు . రాజ్యాంగం వచ్చిన తరువాతే మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత లభించిందన్నారు . మహిళలు సమాజంలో సగ భాగమని చట్ట సభలలో బహుజన మహిళలకు సరైన ప్రాధాన్యత నేటికీ దక్కలేదన్నారు . చిన్నతనం నుండే మహిళలు వివక్షకు గురవుతున్నారని అది మారాలని అన్నారు

**స్నేహ గ్రూప్ ఎం డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ**

ఇటువంటి గొప్ప కార్యక్రమాలు మున్ముందు ఇలాగే ఇంకా ఎక్కువగా జరగాలన్నారు .ఈ సందర్భంగా స్నేహ సంస్థల మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .

ముఖ్య అతిథి కోమలి కృష్ణ ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ మరియు విశిష్ట అతిథి డాక్టర్ జలజ వెరోనికాలను ఈ సందర్భంగా కటికల శివభాగ్యరావు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమం నిర్వహణ బాధ్యతలు సమర్థంగా నిర్వహించిన, స్నేహ సంస్థల హెచ్ ఆర్ అండ్ అడ్మిన్ పద్మా శర్మ ను ఈ సందర్భంగా స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు, ముఖ్య అతిథి కోమలి కృష్ణ తదితరులు సత్కరించారు.

ఈ సందర్భంగా స్నేహ సిబ్బందికి నిర్వహించిన పోటీలలో బహుమతులు ,మెమెంటోలు బహుకరించారు . బహుమతులు పొందిన వారిలో వెంకటేశ్వర్లు , దుర్గా ప్రసాద్ , సరిత , భాస్కర్ రావు , మహేశ్వరి , మౌనిక , పురుషోత్తమ్ , యాదగిరి , లలిత లు ఉండగా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా క్రాంతి కుమార్ , సుబ్బారావు,దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు . ఈ కార్యక్రమంలో మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ లు ఆరెపల్లి రాజేందర్ , శ్యామ్ సుందర్ , రామకృష్ణ , కెన్నిబాబు లతో పాటు చాకలి ఐలమ్మ మనవరాలు అంజలి ,బిసి సంఘాల మహిళా నేతలు ,స్నేహ ,ప్రజాపాలన, మాస్టర్ కీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోవడం అసాధ్యమేమి కాదు: సబ్ ఇన్స్పెక్టర్ చిన్నబాబు




చిలకల్లు మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:అంతర్జాతీ య మహిళా దినోత్సవం సంధర్భంగా చిల్లకల్లు గ్రా మంలో ని ఆల్ సెయింట్స్ఇంగ్లీషు మీడియం హైస్కూ లో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా చిల్లక ల్లు సబ్ ఇన్స్పెక్టర్ చి న్నబాబు ముఖ్యఅతిథిగా పా ల్గొన్నారుఈ సందర్భంగా ఎసై మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ ముందుకు సాగడం జరుగుతుంద ని,ఆ ధునిక మహిళలు రాజకీయ, ఆర్థిక,సామాజిక, దౌత్య, వైద్య,వ్యాపార ఇలా ఏ రంగంలో చూసైనా చురకైనా పాత్ర పోషిస్తున్నారని, ఎందరో మహిళలు ఆనాటి పురుషాధిక్యత విపరీతంగా ఉన్న ఆ రోజుల్లో నే దేశాన్ని పాలించారు అని, ఒక ఇందిరాగాంధీ, మదర్ థెరిస్సా,మమతా బెనర్జీ, కిరణ్ భేడి,సానియా మీర్జా, కరణం మల్లీశ్వరి, పివి సింధు ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో స్త్రీ మూర్తులు దేశం గర్వించదగ్గ రీతిలో అనేక రంగాల్లో విజయకేతనం ఎగరవేసి చరిత్రలో తమ స్థానం సుస్థిరం చేసుకున్నారని, వారిని ఆదర్శం గా తీసుకోవాలని ఈరోజు ఎందరో మహిళలు దేశ ది శ దశ మారుస్తున్నారు అని,నేటి మహిళా కొన్ని లక్షల ఉద్యోగులు ఉన్న సంస్థలను సైతం అలవోకగా నడప డం మనందరం చూస్తున్నాము అని, ఈరోజు మహి ళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు ఉన్నాయి అని ఆ ఆవకాశాన్ని వాడుకొని "నీ గెలుపు అలవోకగా అలవాటు గా వచ్చే లే చేయాలని,నీ విజయ పరంపర లో ఓటమిని ఒకింత మార్పుగా స్వీకరించి స్వేద తీ రాలే తప్పా ఓటమికి భయపడి ఆగిపోకూడదని ఓ టమి చీకటి అయితే గెలుపు వెలుతురు అని,చీకటి రాత్రి గడిస్తే వచ్చేది వెలుగు నింపే పగలే అని తెలుసు కొని జీవితంలో ముందుకు సాగాలని ఇక్కడికి విచ్చే సిన మహిళా సోదరిమణులకు చిన్నారులకు మరో సారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు.

## విమలభాను ఫౌండేషన్ అధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



జగ్గయ్యపేట మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగ్గయ్య పేట పట్టణంలో ని,ఉక్కు కళావేదిక(టౌన్ హాల్)లో విమలభాను ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహిచడం జరిగింది,ఈ సంద ర్భంగా విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని వి మలభాను మాట్లాడుతూ మహిళలు ధైర్యం గా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, నేటి సమాజంలో అ న్ని అవకాశాలలో మహిళలకు కూడా సమపాళ్లలో ప్రాధాన్యత లభిస్తుంది అని, దేశ స్థితి గతులు మా ర్చడం లో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు అని, మన దేశంలో ఇందిరా గాంధీ, మదర్ థెరిస్సా ,మమతా బెనర్జీ, మయావతి,కిరణ్ భేడి, పివి సింధు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది వివిధ రంగా ల్లో రాణించి మహిళా శక్తి చాటారని, మన రాష్ట్రంలో సైతం ఇద్దరు బలమైన నాయకులను ఇచ్చిన వైస్ విజయమ్మ గారి లాంటి మహిళమణులు మనం ఆద ర్శంగా తీసుకోవాలని, భర్త చనిపోయి, కుమారుడు ఇబ్బందులు పడుతున్న సమయంలో వైస్ విజయ మ్మ ఎంత ధైర్యంగా పరిస్థితులు అనుగుణంగా ఉ న్నారో ఆ గుండె నిబ్బరం మనం ఆదర్శంగా తీసుకో వాలని, ఈరోజు మహిళలకు ఏ రాష్ట్రంలో లేని అదర ణ మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్ మో హన్ రెడ్డి కల్పించారని గతంలో ఎన్నడూ లేని విధం గా మహిళలకు 51% పదవులు కల్పించిన ఏకైక రా ష్ట్రం మనదే అని, ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు తన క్యాబినెట్ లో మహిళ హోమ్ మంత్రి ని తీసుకుంటే మళ్ళీ ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు అదే బాటలో మహిళా హోమ్ మినిస్టర్ నుంచి అనేక ప దవులు కల్పించడం జరిగింది అని, వాలంటీర్స్ లో,స చివాలయ ఉ ద్యోగాలలో సైతం మహిళలకు 50% పైన కేటాయించడం జరిగింది అని, ఏ ప్రభుత్వ పధకా లు వచ్చిన మహిళలు పేరు తో ఇవ్వడం ద్వారా మ హిళా లోకం పట్ల ముఖ్యమంత్రి గారు చూపించే సో దర భావం అర్థం అవుతుంది అని, ప్రతి ఒక్క మ హిళా అధునిక ప్రపంచంలో వచ్చిన అవకాశాలను అందుకొని ఆకాశమంత అభివృద్ధి సాధించి దేశ ప్ర గతిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నందిగామ డిఎస్పీ సతీమణి డాక్టర్ రుశీల గారు, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గారి సతీమణి విజయ,చిల్లకల్లు సబ్ ఇన్స్పెక్టర్ చిన్నబా బు సతీమణి డాక్టర్.అనూష , జగ్గయ్యపేట ము న్సిపల్ చైర్మన్ సతీమణి రంగాపురం అనూష గారు, విజ్ఞాన్ స్కూల్స్ కరస్పాండెంట్ తన్నీరు సుధారాణి ,విశ్వభారతి జూనియర్, డిగ్రీ కళాశాల ల కరస్పాం డెంట్ పద్మా శేఖర్ గారు, రాకేమ్ ఫార్మా ఇండస్ట్రీ లు,వాలంటీర్స్,సచివాలయ సిబ్బంది, డ్వాక్రా, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాల ముందు అఖిలేష్ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

తేజస్వీమంగళవారం లఖ్‌నవూలోని సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఖిలేష్ మాట్లాడుతూ "ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో బీజేపీ గెలుస్తుందనే ప్రేరణ కనిపిస్తోంది. అభ్యర్థులకు తెలియకుండా ఈవీఎంలను తరలిస్తున్నారు. స్థానిక అభ్యర్థులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారణాసి జిల్లా కలెక్టర్.. ఈవీఎంలను తరలించారు. మన ఓట్లు మనం కాపాడుకోలేకపోతున్నాం. దీనిపైన ఈసీ దృష్టిపెట్టాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను'' అని అన్నారు.ఇవి కూడా చదవండి%×ఝుస్త్రవ ఝుజ్ఞుఅశీఅ%వాళ్లే జైలుకు వెళ్తారు: ఈడీ రైడ్స్‌పై సంజయ్ రౌత్ఇంకా ఆయన మాట్లాడుతూ "ఎవరికీ సమాచారం లేకుండా ఈవీఎంలను తరలించడం ఏంటి? ఇది దొంగతనం కిందే లెక్క. మా ఓట్లను కాపాడాలి. ఈ విషయమై మేము కోర్టుకు ఎక్కడానికి సిద్ధమే. అయోధ్యలో సమాజ్‌వాదీ పార్టీ గెలవబోతోంది. అందుకే అక్కడి ఈవీఎంలను మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో కొందరు ఎన్నికల అధికారులు కూడా ఉన్నారు" అన్నారు. ఒకటి రెండు సర్వేలు మినహా దాదాపుగా అన్ని సర్వేలు బీజేపీ మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకుంటుందని తేల్చి చెప్పాయి.

## అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు భారత్ గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజీ తరువాయి)

కరోనా వైరస్ కారణంగా రెండేళ్ల క్రితం ఆగిపోయిన అంతర్జాతీయ విమాన సేవలు మళ్లీ మొదలుకానున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా టీకాలు తీసుకున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్న డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై ఉన్న నిషేధాన్ని చివరిసారి గత నెల 28న పొడిగించారు.కొవిడ్ నేపథ్యంలో 23 మార్చి 2020న అంతర్జాతీయ విమానాల రాకపోకలను నిషేధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, ఇతర దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు 'వందేభారత్' మిషన్‌లో భాగంగా ప్రత్యేక విమానాలకు మే 2020 నుంచి అనుమతిచ్చారు. ఇందులో భాగంగా యూఎస్, యూకే, యూఏఈ, కెన్యా, భూటాన్, ఫ్రాన్స్ తదితర 32 దేశాల నుంచి భారతీయులను తరలించేందుకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సినేషన్ కవరేజ్ పెరగడంతో అంతర్జాతీయ విమాన ప్రయాణాలను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని డీజీసీఏ తెలిపింది. ఈ నెల 27 నుంచి విమానాల రాకపోకలు ప్రారంభమవుతాయని తెలిపింది.నిజానికి గతేడాది డిసెంబరు 15 నుంచే అంతర్జాతీయ విమాన సర్వీసులను పునరుద్ధరించాలని డీజీసీఏ నిర్ణయించింది. ఈ మేరకు ప్రకటన కూడా చేసింది. అయితే, ఒమిక్రాన్ రూపంలో కొత్త వేరియంట్ వెలుగు చూసి దేశాలను చుట్టేయడంతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నిషేధాన్ని మరోమారు పొడిగించింది.

## సంగం బ్యారేజీకి గౌతమ్ పేరు

(మొదటి పేజీ తరువాయి)

గౌతమ్‌రెడ్డి మృతిపై ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు ప్రసంగించిన అనంతరం సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గౌతమ్‌రెడ్డి తనకు చిన్నప్పట్నుంచి మంచి స్నేహితుడని గుర్తు చేసుకున్నారు.మంచి స్నేహితుడ్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గౌతమ్‌రెడ్డి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. చాలా సందర్భాల్లో గౌతమ్‌రెడ్డి తనకు అండగా నిలబడ్డారని సీఎం జగన్ గుర్తుచేశారు. ఆయన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. రాష్ట్రంలోకి కొత్త కంపెనీలు రావడంలో గౌతమ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు.పారిశ్రామిక మంత్రిగా గౌతమ్‌రెడ్డి చాలా కృషి? చేశారని తెలిపారు. గౌతమ్‌రెడ్డి లేకపోయినా ఆయన కన్న కలలు నెరవేరుస్తామని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఉదయగిరికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. సంగం బ్యారేజీ పనులను 6 వారాల్లో పూర్తి చేస్తామని అన్నారు. సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు పెడతామని అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు.

## అదనపు గదుల నిర్మాణానికి కోటి యాభై ఆరు లక్షల నిధులు మంజూరు



జగ్గయ్యపేట మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:జీవి జే బాలుర హై స్కూల్ కు,అదనపు గదుల నిర్మాణానికి 1.56 కోటి యాభై ఆరు లక్షల నిధులు మంజూరు. స్థ లాన్ని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీ ర్లు, పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పేరెంట్స్ క మిటీ లా ఫెడరేషన్ చైర్మన్ పెంటి శ్రీనివాసరావు పత్రి కల వారికి తెలిపిన సమాచారం మేరకు,నాడు నేడు రెండో విడత క్రింద జీవి జే బాలుర హై స్కూల్ కు మౌ లిక వసతుల లో భాగంగా ఒక కోటి 56 లక్షలు మం జూరు అయినా అదనపు గదుల నిర్మాణానికి స్థలాన్ని మంగళవారం ,చైర్మన్ పెంటి శ్రీనివాసరావు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి, భూషణం .తదితర అధికారులు పరిశీలించి నారు, ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా , నాడు-నేడు పేరుతో స్కూళ్లకు అధిక ప్రాధా న్యత ఇస్తూ తరుణంలో జీవి జే బాలుర హై స్కూల్ లకు రెండో విడతలో మొత్తం 14, అదనపు గదులు మంజూరు అయినవి. వాటిలో ఒకటి సమగ్ర శిక్ష ప థకం కింద ,మిగిలినవి 13 ,నాడు, నేడు , పథకం క్రిం ద , వీటి విలువ మొత్తం ఒక ,కోటి యాభై ఆరు లక్షలు ,వీటి మంజూరు. కొరకు స్థానిక శాసనసభ్యులు ప్ర భుత్వ విప్పు, శ్రీ సామినేని ఉదయభాను. ప్రత్యేక కృషి ఫలితంగా, మంజూరైనట్లు వారికి ఈ సందర్భం గా కృతజ్ఞతలు తెలిపారు . ఈ హైస్కూల్లో త్వరలో కాలేజీ గా రూపాంతరం చెందుతున్న తరుణంలో ఇం కా అదనంగా 30 గదులు, అవసరమవుతాయని అం దుకు శాసనసభ్యులు వారు ఉన్నతాధికారులకు త మ సిఫార్సును పంపారని ,ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెంటి శ్రీనివాసరావు ,ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ , డి, భూషణం. .డి .ఈ . శివ కో టీశ్వ రావు, ఏ ,ఈ, డి .హనుమంతరావు. ఇంజనీ రిం గ్ అసిస్టెంట్ , బషీర్. ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో తీగ లాగితే... ఒంగోలులో డ్రగ్స్ డొంక కదిలింది

ప్రకాశం,ప్రజాపాలన ప్రతినిధి: మాధక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, నియంత్రణ కొరకు ప్రకాశంజిల్లా సెబ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జిల్లాలో ఎక్కడో చోట ఏదో ఒక విధంగా మాధక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తాజాగా ప్రకాశంజిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఒంగోలు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నిషేధిత మత్తు పదార్థాల తయారీ స్థావరంపై సోమవారం రాత్రి చెన్నై పోలీసులు దాడిచేసి ఈ కేంద్రాన్ని



సీజ్ చేశారు. దీంతో అక్కడ నిషేధిత మెథాంఫెటమైన్ అనే డ్రగ్‌ని గుట్టుగా తయారు చేసి ప్యాకెట్ల రూపంలో ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు వెలుగులోకొచ్చింది. ఈ విషయం తెలుసుకుని సోమవారం రాత్రి చెన్నై నుంచి వచ్చిన పోలీసుల ప్రత్యేక బృందం నేరుగా పారిశ్రామిక వాడలోని గోడౌన్ వద్దకు వెళ్లి తనిఖీ చేయడం జరిగింది. ఈ గోడౌన్‌లో మత్తు పదార్థాలు తయారు చేస్తున్నట్లు చెన్నై నుంచి వచ్చిన అధికారులు గుర్తించారు. ఆరు రోజుల క్రితం చెన్నైలో మెథాంఫెటమైన్ డ్రగ్ తీసుకుంటున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఇది ఎక్కడ నుంచి వచ్చింది..? ఎవరు సరఫరా చేస్తున్నారు..? అనే కోణంలో వారిని విచారించగా... ఒంగోలు తయారీ కేంద్రం గుట్టు తెలిసింది. దీని మూలాలు హైదరాబాద్‌లో ఉన్నట్లు తేలింది. దీంతో అక్కడకు కూడా ప్రత్యేక బృందాలు వెళ్లినట్లు సమాచారం. మత్తుపదార్థాలు బయటపడిన ఈ కేంద్రంలో రెండేళ్ల క్రితం వరకు ఒంగోలుకు చెందిన పెంట్యాల బ్రహ్మయ్య అనే వ్యక్తి విస్తరాకుల తయారీ కేంద్రం నిర్వహిస్తూ ఉండేవాడు. అయితే ఆ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నామని చెబుతున్న విజయ్, వెంకటరెడ్డి అనే వ్యక్తులు దీన్ని గత కొంతకాలం క్రితం దీన్ని అద్దెకు తీసుకున్నారు. అప్పటినుంచి గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ తయారుచేసి చెన్నైతోపాటు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు తెలిసింది.

దీంతో ఈ డ్రగ్స్ తయారీలో ఇంకా ఎవరి పాత్ర ఉందేమోనని అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు తిరుగులేని శక్తిగా అవతరించాలి: ఎం.పీ భరత్



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి : సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ఓర్పు ,నేర్పు, సహనంతో సాధించి అన్ని రంగాల్లో రాణిస్తూ తిరుగులేని శక్తిగా అవతరించాలని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. స్థానిక ఆనం కళ కేంద్రంలో మంగళవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రాజమండ్రి ఎంపీ, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపీ భరత్ గైట్ , తిరుమల కళాశాల విద్యార్థులు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, పోలీస్, వైద్య విభాగ మహిళ అధికారులతో 2కె రన్ ను అట్టహాసంగా ప్రారంభించారు. ఆనం కళాకేంద్రం నుండి పుష్కర్ ఘాట్ వరకు సాగిన ఈ కార్యక్రమాన్ని ఎంపీ భరత్ ఆద్యంతం ఉత్సాహపరిచారు. అనంతరం పుష్కర్ ఘాట్లో జరిగిన సభలో ఎంపీ భరత్ ప్రసంగించారు. పురుషాధిక్య సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ తాము ఎవరికి తీసుకోమని నిరూపించిన సందర్భాలు కళ్లెదుటే ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సత్య వేణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కోమలి గారు, ఆర్ ఎం వొ పద్మశ్రీ, డి ఎల్ డి ఓ కే రత్నకుమారి, ట్రాఫిక్ సీఐ రమణమ్మ,, ధవలేశ్వరం సిఐ మంగ దేవి, వైస్సార్సీపీ మహిళా నాయకురాళ్లు సుధా రెడ్డి, అనంత లక్ష్మి మరియు ఇతర అధికారులను ఎంపీ భరత్ ఘనంగా సత్కరించారు.

## 5 వేల రూపాయలు సహాయం అందించిన రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన్ నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతి నిధి: కడియం మండలం లోని కడియపుసావరం గ్రామము వైస్సార్ కాలనీ లో



సోమ వారం నాడు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదంలో పల్ల సూరిబాబు కు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమయ్యింది. వారి ఇంట్లో ఉన్న నగదు మరియు సామానులు పాక్షికంగా దగ్ధమయ్యాయి. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ శ్రీ చందన నాగేశ్వర్ సంఘటన స్థలాన్ని సందర్శించి వారికి ధైర్యం చెప్పి అని విధాలుగా అండగా ఉంటామని, 5వేల రూపాయలు సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిమరియు బాధ్యత సేవ సంస్థ అధ్యక్షులు, గిరజాల బాబు తమ సంస్థ ద్వారా వారికి వంట సామగ్రి మరియు నిత్యావసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో కడియం మండల అధ్యక్షులుస్టాలిన్, మాజీ సర్పంచ్ సూరి బాబు, సాపిరెడ్డి కామేష్, మత్సెటిశివ,సత్యనారాయణ ,పెద్దకాపు ,హరికృష్ణ, శ్రీను, వెంకన్న,గోపి,సర్కార్ బాషా మరియు స్థానికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిది:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, నగర పాలక సంస్థ




కమీషనర్ కె. భాగ్యలక్ష్మిలు పాల్గొని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేకు కట్ చేసి మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్త్రీ జననానికి ముఖ్య కారణం ఆకాశంలో సగభాగంగా స్త్రీ ప్రస్తుత తరుణంలో స్త్రీ అన్ని రంగాలలో విశేషంగా రాణిస్తుందని నగర మేయర్ గంగాడ సుజాత పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా చేయూత నిస్తుందని తెలిపారు. నేడు ఒంగోలు నగర పాలక సంస్థలో ఇంత మంది మహిళలు కార్పొరేటర్లు ఉన్నారంటే దాని ప్రధాన కారణం మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్తు, పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అని గుర్తుచేశారు. నేడే ప్రపంచంలోని మహిళలందరికీ అసలు సిసలైన పండగ రోజని తెలిపారు. అలాగే మహిళా సాధికారత అభివృద్ధి బాటలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా స్త్రీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్క మహిళా వినియోగించుకుని తనతో పాటు తన కుటుంబాన్ని చక్కగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. నగర మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ భాగ్యలక్ష్మిని కార్పొరేటర్లు శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు నగర కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రంధాలయాధికారి అంతర్ జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి: పెదకాకాని గ్రంధాలయాధికారి వేముల విజయ్ కుమార్ ఆద్వర్యంలో అంతర్ జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించటం జరిగినది.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెదకాకాని గ్రామపంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీ మాతంగి.నిర్మల ,బంగారు దివ్య , వార్డు మెంబెర్స్ అమరే దివ్య పిల్లి రతమ్మ ,టీచర్ వేముల మేరీ ప్రమీల,పిల్లల వైద్య నిపుణులు బంగారు ప్రియాంక ,పెదకాకాని జెడ్ పి హెచ్ ఎస్ ఇన్చార్జ్ ప్రదానోపాధ్యాయురాలు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల. దేవానంద్ ,గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి షేక్ అహమ్మద్ చేతుల మీదగా వారికి శాలువా కప్పి ఫ్లవర్ బొకే ఇచ్చి సన్మానించటం జరిగినది. వైస్సార్సీపీ లీడర్ గోళ్ళ శ్యాం ముఖర్జీ క్రిస్టియన్ ఫోరమ్ అధ్యక్షులు లి%శీ%గంగుంట.సాల్మన్ రాజు , బి.జె. పి లీడర్ కురపాటి .సురేష్, పాతిబండ్ల.మంత్రయ్య, బంగారు రత్న బాబు , కొచ్చర నాగేశ్వరరావు , సంకూరి ప్రభుదాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సర్పంచ్ గోళ్ళ స్వరూపరాణి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారు.స్త్రీలు లేకపోతే సృష్టి లేదు. వివిధ పాత్రలు పోషిస్తూ ప్రపంచాన్ని, దేశాన్ని రాష్ట్రాలకు ముందుకు తీసుకొని వెళ్తున్న స్త్రీలకు శిరస్సు వంచి పాదాభివందనం చేయాల్సిన అవసరం ఉంది.చైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ 2022 అంతర్జాతీయ మహిళ దినోత్సవం థీమ్ సుస్థిరమైన రేపటి కోసం ఈ రోజు లింగ సమానత్వం రేపటి మహిళలు లింగ సమానత్వం సాధించటానికి 2022 కీలకమైనది. మాజీ సర్పంచ్ మండే మాధవిలత కి రెండు నిమిషాలు వారి ఆత్మ శాంతి కి నివాళులర్పించటం జరిగినది.

## జగనన్న కాలనీల పథకాన్ని నూరు శాతం అమలు చేయాలి: హౌసింగ్ పి డి వసంత బాబు



పొన్నూరు మార్చ్08( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం పరిషత్ కార్యాలయంలో పేదలందరికీ ఇళ్లు, జగనన్న కాలనీలు పథకంపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హౌసింగ్ పి డి వసంత బాబు పాల్గొని మాట్లాడుతూ జగనన్న కాలనీ లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి గృహాలు నిర్మించుకునే విధంగా సిబ్బంది నూరు శాతం పని చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా సమన్వయంతో కృషి చేయాలన్నారు. మండలంలో జరుగుతున్న గృహ నిర్మాణాల వివరాలు సేకరించారు. ఎంపీడీవో దీప్తి మాట్లాడుతూ నిర్మాణం చేపడుతున్న గృహ లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు కార్యాలయానికి తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డి ఈ కోటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సదస్సుకు బస్సులో బయల్దేరిన మహిళా ప్రతినిధులు...



ప్రజాపాలన, ప్రకాశంజిల్లా ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గౌరవ ముఖ్యమంత్రి వైఎ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే మహిళా సదస్సుకు ఒంగోలు నగరపాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు ఒంగోలు నుండి విజయవాడ బయల్దేరారు. ఈ ర్యాలీని ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన విజయవాడలో జరిగిన కార్యక్రమానికి మహిళా కార్పొరేటర్లు అందరూ బయలుదేరడం జరిగిందని, నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన మహిళలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వాటి ఫలాలను పొంది ఎంతో సంతృప్తిగా ఉన్నారని గంగాడ సుజాత అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో ఉన్నారని ఆమె తెలిపారు. ఒడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, బైరెడ్డి అరుణతో పాటు పలువురు కార్పొరేటర్లు విజయవాడలో జరుగనున్న మహిళా సదస్సుకు బయల్దేరి వెళ్లడం జరిగింది.

## ఉపాధ్యాయులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

పొన్నూరు మార్చ్08( ప్రజా పాలన ప్రతినిధి) :మండల పరిధి మాచవరం గ్రామం లోని ఎంపీపీ ఎస్ స్పెషల్ పాఠశాలలోని చిన్నారుల విద్యార్థులు ఆ పాఠశాల ఉపాధ్యాయులకు మంగళవారం మహిళా



దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తమ ఉపాధ్యాయులు లకు విద్యార్థులు తమ సొంత ఖర్చులు తో పుష్పగుచ్ఛాలు, పళ్ళు కొన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల అభినందనలకు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బడ్జెట్లో విద్యార్థి, యువజన రంగాలకు నిధులు కేటాయించాలి



ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యార్థి, యువజన రంగాలకు నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ ప్రకాశంజిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ లక్ష్మారెడ్డి కోరారు. ప్రకాశంజిల్లా ఒంగోలులోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం మల్లయ్యలింగం భవన్లో జిల్లా అధ్యక్షులు నాగేంద్రబాబుతో కలిసి లక్ష్మారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థి యువజన రంగాలకు 30 శాతం నిధులు కేటాయించాలని, ఈసారి ప్రవేశ పెట్టబోయే ఏపీ బడ్జెట్లో విద్య, యువజన రంగాలకు సరైన రీతిలో నిధులు కేటాయించాలన్నారు. నిరుద్యోగ భృతి పెంచాలని విజ్ఞప్తి చేశారు. నెలకు 1,250 రూపాయలతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఉపాధి కల్పనకు షరతులు లేని బ్యాంకు రుణాలు అందించేటట్లు బడ్జెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు, ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు. అన్ని కులాలకు కార్పొషన్లు పెట్టి వాటికి నిధులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు.

## మేరీస్ స్టెల్లా కాలేజీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్టెల్లా కాలేజీలో జరుపుకున్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణిమ పాల్గొన్నారు. ముఖ్య అతిధి పూర్ణిమ మాట్లాడుతూ విద్యతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో, సమ సమాజ నిర్మాణంలో మహిళలు ముందుండాలని ఆమె అన్నారు. కాలేజ్ ప్రిన్సిపల్ జసింత క్వాడ్రస్ మాట్లాడుతూ మహిళలు విద్యార్థినులు సమాజ అవసరతలలో పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి అని బావితరాలకు మంచి పర్యావరణ పరిస్థితులు అందజేయాలని, అన్ని రంగాలలో ముందుండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఆంధ్ర లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సహాయ రాజ్, ఇంగ్లీష్ ఫెలో ప్రోగ్రామర్ స్మిత్, డాక్టర్ నలిని ,డాక్టర్ వనజ , కరస్పాండెంట్ సిస్టర్ స్లీవా తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ శ్రీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి

గుంటూరు.ప్రజాపాలన :లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ శ్రీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.



ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి .. డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 09, మార్చి 2022

## నరేగా వెబ్‌సైట్ మార్పుతో నష్టం ఎక్కువే!

'ఆల్ఫ్ రాంసీ' ఎవరు అని అడిగితే మునుపటి తరం ఫుట్‌బాల్ క్రీడాభిమానులు ఆయన్ని 1966లో ప్రపంచ కప్ విజేతగా నిలిచిన ఇంగ్లాండు జట్టుకు మేనేజర్ అని చెబుతారు. ప్రపంచవ్యాప్తంగా మేనేజ్‌మెంట్ గురువులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు మాత్రం 'గెలుస్తున్న జట్టును ఎప్పుడూ మార్చకండి' అనే సూత్రాన్ని చెప్పిన వ్యక్తిగా గుర్తుచేసుకుంటారు. ఈ మాట వెనుక ఆల్ఫ్ రాంసీ ఉద్దేశం జట్టులో సభ్యులను మార్చవద్దని మాత్రమే కాదు, విజయవంతమైన ఎత్తుగడలు, వ్యూహాలను కూడా మార్చవద్దని. అయితే ఈ మౌలిక సూత్రం కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖకు మాత్రం తెలిసినట్టు లేదు. తెలుగు రాష్ట్రాలలో 'మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం' (నరేగా) అమలుకు ఇప్పటివరకు వారు ఉపయోగిస్తున్న వెబ్?సైటును మూసివేసి దేశంలో అన్ని రాష్ట్రాలు వాడుతున్న కేంద్ర వెబ్‌సైటుకు మారమని ఒత్తిడి చేస్తున్నారు.ఈ ఒత్తిడికి తలొగ్గి ఎట్టకేలకు రెండు తెలుగు రాష్ట్రాలకు పథకం అమలుకు కేంద్ర వెబ్‌సైటుకు మారక తప్పలేదు. ఏపీలో 'నరేగా' పథకం అమలు గడచిన సంవత్సరం నవంబరు నెల నుంచి కొత్త వెబ్‌సైటుకు మారింది. తెలంగాణలో పథకం అమలు డిసెంబర్ నెలాఖరు నుంచి మారింది. మాములుగా ఐతే వెబ్?సైటు చిరునామా మారడంలో పెద్ద విషయం ఏముంది అనిపించొచ్చు. కానీ సూక్ష్మంగా పరికిస్తే ఈ నిర్ణయం రెండు రాష్ట్రాల్లోని కోట్లాదిమంది నరేగా కార్మికుల భవిష్యత్తును శాసించగలదని అర్థమవుతుంది.సాధారణంగా ప్రభుత్వ వెబ్?సైట్ అంటే ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని మనకు అందించే సాధనంగా భావిస్తాం. కానీ నరేగా వెబ్‌సైట్ మాత్రం ప్రత్యేకమైంది. ఇది సమాచారాన్ని సందించటంతోపాటు, పథకాన్ని నిర్వహించే వ్యవస్థగా కూడా పనిచేస్తుంది. పథకం నిర్వహణ, అమలు పర్యవేక్షణకోసం అధికారులు వెబ్?సైటును వాడుతుంటారు. పథకం అమలులో పని స్థితి, డిమాండు, అందించిన ఉపాధి, చెల్లించిన వేతనాలు తదితర అంశాల సమాచారాన్ని గురించి ఎవరైనా వెబ్‌సైటు వాడవచ్చు. అలానే ఈ వెబ్‌సైటుకు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే నరేగా అమలు నిర్వహణలో భాగంగా అది మొదటి దశ కార్యకలాపాలను నమోదు చేయకుండా రెండవ దశ కార్యకలాపాలు చేపట్టటాన్ని అనుమతించదు.ఉదాహరణకు కార్మికుల పని వివరాలు ఎక్కించకుండా వారికి వేతనాలు చెల్లించమని కేంద్రాన్ని అభ్యర్థించే 'ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డరు' జనరేట్ కాదు. అంటే ఉపాధి పథకం అమలు ప్రక్రియలో ప్రతి అడుగును ప్రతిబింబించేలా వెబ్‌సైటును డిజైన్ చేసారు. అసలు వెబ్‌సైటును పథకం అమలుకు, అమలులో పారదర్శకతకు, జవాబుదారీతనానికి ఉపయోగించుకోవడం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అదీ నరేగా పథకం అమలు నుంచే ప్రారంభమైంది. ఏపీ అనుభవం స్ఫూర్తితోనే కేంద్రం జాతీయ స్థాయిలో మిగిలిన రాష్ట్రాల కోసం నరేగా వెబ్‌సైటును రూపొందించింది.అసలు చర్చలోనికి వెళ్లేముందు తెలుగు రాష్ట్రాల్లో 'నరేగా'కు సంబంధించి ఒక ముఖ్యమైన గణాంకాన్ని చూద్దాం. 202021 సంవత్సరానికి నరేగా పథకానికి జాతీయ స్థాయిలో రూ. 1.11లక్షల కోట్లు ఖర్చు కాగా, అందులో రూ. 15,500 కోట్ల ఖర్చు తెలుగు రాష్ట్రాలలోనే అయ్యింది. అంటే జాతీయ స్థాయిలో నరేగా బడ్జెట్టులో దాదాపు 14శాతం వాటా తెలుగు రాష్ట్రాలదే.ఇప్పుడు కొత్తగా నరేగా వెబ్?సైటును మార్చడం వలన తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పలు మార్పులు జరగబోతున్నాయి. మొదటిది తెలుగు రాష్ట్రాలకే పరిమితమై, గత పన్నెండేళ్లుగా అమలులో ఉన్న శాశ్వత శ్రమైక్య సంఘాల వ్యవస్థ పెనుమార్పులకు గురి కానుంది. రెండోది నరేగా కార్మికులకు ప్రతియేటా వేసవి కాలంలో చెల్లిస్తున్న వేసవి అదనపు భృత్యం ఆగిపోనుంది. మూడోది పనుల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వాల స్వేచ్ఛ తగ్గిపోనుంది. నాలుగోది పని దినాల లెక్కింపు పద్ధతిలో మార్పు జరగబోతుంది. దీనివలన పెద్దఎత్తున కార్మికులు ఆదాయాన్ని కోల్పోతారు.ముందుగా శ్రమైఖ్య సంఘాల విషయం చూద్దాం. 2009లో ఏపీలో నరేగాలో ఒక్కొక్క గ్రూపులో 20మంది కార్మికులతో 'శ్రమైక్య సంఘాల'ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసారు. ఇలా నమోదు చేసుకున్న గ్రూపుల ప్రతినిధులతో గ్రామస్థాయిలో నరేగా కార్మికులను ఒక యూనియన్‌గా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసారు. దశలవారీగా రాష్ట్ర స్థాయి యూనియన్ ఏర్పాటు చేయడం లక్ష్యం. ఈ ప్రయోగం ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని ఉప్పునుంతల మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. గ్రామీణ కుటుంబాలకు సాధికారత కల్పించడం, నరేగా పని ప్రదేశాల నిర్వహణను సులభతరం చేయడం, పథకం అమలులో పారదర్శకతను పెంచడం, నరేగా చట్టంలో కార్మికులకు వాగ్దానం చేసిన హక్కుల సాకారం... ఇవన్నీ ఫెడరేషన్ ప్రక్రియతో సాధ్యమవుతాయని అప్పటి ప్రభుత్వం భావించింది. ఫెడరేషన్ ప్రక్రియ విజయవంతమైందని, కేంద్రం ఈ ప్రక్రియని అన్ని రాష్ట్రాలలో అమలు చేసే ఉద్దేశంతో ఉందని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 2013లో ప్రకటించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేంద్రంలోనూ, తెలుగు రాష్ట్రాల్లోనూ అధికారం లోనికి వచ్చిన ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు ఫెడరేషన్ల ఏర్పాటు విషయంపై ఆసక్తి చూపకపోవడంతో ఒక గొప్ప ఆలోచన సమాధి చేయబడింది. ఇక వెబ్‌సైటు మార్పుతో ఫెడరేషన్ ఆలోచన శాశ్వతంగా కనుమరుగైనట్లే.ఇక రెండవ విషయానికి వస్తే ఈ వెబ్‌సైటు మార్పు వలన కార్మికులకు వేసవి భృతి నిలిచిపోతుంది. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా కార్మికులు పూర్తి స్థాయిలో పని చేయలేక తక్కువ వేతనాలు రావడం, వేసవి వల్ల కార్మికుల పని హాజరు కూడా తక్కువ ఉండడం దృష్టిలో ఉంచుకొని తెలుగు రాష్ట్రాలలో 20 నుంచి 30 శాతం వరకూ వేసవి భృతి చెల్లిస్తున్నారు. వేసవి ప్రత్యేక భృతి చెల్లింపు దేశంలో కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం. ఇప్పుడిక వెబ్‌సైటు మార్పుతో కార్మికులు వేసవి భృత్యానికి దూరం కాబోతున్నారు.మూడోది పని దినాలను లెక్కించే పద్ధతిలో మార్పు. ఏపీలో నరేగా కార్మికుల పని దినాలను వారు ఎన్ని రోజులు పని చేసారన్న ప్రాతిపదికన కాకుండా వారికి వచ్చిన వేతనాల ఆధారంగా లెక్కిస్తున్నారు. 2014 నుంచి అమలులో ఉన్న ఈ పద్ధతి వెబ్‌సైట్ మార్పుతో మారిపోనుంది. దీని వలన, ఏపీలో నరేగా కార్మికుల పనిగంటలు పెరిగితే తప్ప, వారి ఆదాయం సాలీనా 35శాతం దాకా తగ్గిపోయే అవకాశం ఉంది. అలానే పనుల ఎంపికలో ఇప్పుడున్న స్వేచ్ఛ తగ్గిపోవడం, వెబ్‌సైటులో సాంకేతిక సమస్యలు తలెత్తినపుడు వాటిని పరిష్కరించే యంత్రాంగం స్థానికంగా అందుబాటులో లేకపోవడం తదితర సమస్యలు కేంద్ర వెబ్‌సైటుకు మారడం వల్ల తలెత్తనున్నాయి. అలానే నరేగా కార్మికుల హాజరు పట్టీలను త్వరగా వెబ్‌సైటులోకి ఎక్కించడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న తెలుగు రాష్ట్రాలు ఇక ఆ ఘనతకు దూరం కాక తప్పదు. దీని వలన కార్మికులకు వేతన చెల్లింపు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. వెబ్‌సైటు మార్చడం వలన జరగబోయే నష్టాన్ని నివారించడానికి కార్మికుల పని గంటలు పెంచడం, 40 మంది కార్మికులతో గ్రూపులు ఏర్పాటు చేయడం తదితర చర్యలతో రాష్ట్రాలు నష్ట నివారణ చర్యలు చేపడుతున్నాయి.

# దళిత, ఆదివాసీలకు ప్రత్యేక మహిళా కమిషన్




జెండర్ సమానత్వ ప్రపంచాన్ని ఊహిద్దాం, కలగందాం, దానికై పనిచేద్దాం. వివక్ష లేని సమాజం, మూస లేని వైవిధ్యాన్ని ఆహ్వానిద్దాం. ఇదీ, 2022 సంవత్సర అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఇతివృత్తం. పురుష పక్షపాతం ఉన్నంత కాలం మహిళలు అన్ని రంగాలలో వెనుకబడే ఉంటారు. అందుకే 'బ్రేక్ ది బయాస్' అని పిలుపునిచ్చారు. 'మేము స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటున్నాం కానీ రక్షణ పేరుతో మమ్మల్ని కట్టి పడేస్తారు. మీతో పాటు సమానంగా బ్రతకాలని ఆశిస్తున్నాం కానీ సంస్కృతి, మతం, ఆచారాల పేరుతో అణగద్రొక్కుతారు. మరి సగం సమాజం, మానవత స్వేచ్ఛగా లేక పోతే మీకు మాత్రం స్వేచ్ఛ ఎక్కడిది ? స్వేచ్ఛగా ఉన్నామన్న భ్రమ తప్ప'. మహిళా లోకం ఆత్మ ఘోషను ఇప్పటికైనా అర్థం చేసుకుంటారా?ఇపుడు ప్రపంచమంతా రష్యా- ఉక్రెయిన్ యుద్ధ వార్తలతో తల్లడిల్లిపోతూ ఉంది. ఉక్రెయిన్ యుద్ధ రంగంలో మేము సైతం అని రష్యన్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న మహిళలకి మనం బలం కావాలి. అసలు మహిళలకి అన్ని రంగాలలో స్వేచ్ఛ, సమానత్వం ఇస్తే ప్రపంచంలో ఈ యుద్ధాలు, అల్లకల్లోలాలు ఉంటాయా? ఉండవు. ప్రపంచాన్ని ఏలే మగవాళ్లు ఈ వాస్తవాన్ని ఎప్పుడు అర్థం చేసుకుంటారు? కనీసంగానైనా అర్థం చేసుకుని వుంటే ఈ జెండర్ వివక్ష చర్చ ఉండేదే కాదు. మనం ఒక ఉదాత్త సమాజంలో ఉండే వాళ్ళం. ప్రపంచంలో మత ఘర్షణలు, యుద్ధాలు, ఉద్యమాలు ఎక్కడ జరిగినా అంతిమంగా వాటి ప్రభావం మహిళలు, పిల్లలపైనే ఎక్కువగా ఉంటుంది. ఇది మనందరికీ నిత్యం అనుభవంలోకి వస్తున్న సత్యమే. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల పరిస్థితి సింహావలోకనం చేసుకుని, ఇక ముందు ఎట్లా అడుగు వేయాలి అనే విషయమై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్ణయాలు తీసుకోవడం, కార్యాచరణకు పూనుకోవడం పరిపాటి. మరి, మన దేశంలో మహిళలకి సంబంధించిన గణాంకాలు చూస్తే చాలా దిగులు కలుగుతోంది. నిరుత్సాహం ఆవహిస్తోంది. ఒక్కోసారి ఈ లెక్కలు తప్పేవెూ అనిపిస్తుంది. ప్రభుత్వాలు చాటుకునే గొప్పలు, ఇచ్చే నినాదాలు అన్ని కూడా అబద్ధం అని అనిపిస్తాయి. ఎంత నిరుత్సాహపరిచినా, ఎంత అణచివేతకు గురి అయినా, ఫీనిక్స్ పక్షి లాగా మళ్ళీ రెక్కలు విరుచుకుని లేవడమే మహిళలు చేసే పని. అదే ఉత్సాహంతో మహిళలు, మహిళా స్వేచ్ఛ కాంక్షించే వాళ్ళు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొక్కుబడో, శాలువాలో, పురస్కారాల కోసమో, ఏదో ఒకటి జరుపుకోవడం కూడా అవసరమే. ఆ అవసరం కూడా మహిళలలో పెరుగుతున్న చైతన్యం, అన్యాయాన్ని ఎదిరిస్తున్న సందర్భం, ప్రశ్నించే సమూహాల నుంచి వచ్చిందే అని మరవద్దు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, భారత స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా మార్చి 1 నుంచి మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మహిళల రక్షణ, సాధికారతకు సంబంధించి అనేక అంశాలపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలకు ముగింపుగా మార్చి 8న 'నారీశక్తి పురస్కార్' పేరుతో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన మహిళా పోలీసులని సత్కరించనున్నారు.సరే, మన దేశంలో మహిళల జీవన స్థితిగతుల్లో ఏమైనా మెరుగుదల ఉందా? వాస్తవాలు సంతోషించదగినవిగా లేవు. ఇదొక కఠోర వాస్తవం. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో గణాంకాలే ఇందుకు నిదర్శనం. 2019లో 4,05,861 మహిళలపై నేరాలు జరిగినట్టు ఆ సంస్థ నివేదిక ఒకటి వెల్లడించింది. 2018లో కంటే 2019లో ఆ నేరాలు 7.3 శాతం పెరిగినట్టు ఆ నివేదిక వెల్లడించింది. ఆ తరువాత కొవిడ్ కాలంలో ఈ నేరాలు మరింత ఎక్కువగా నమోదయ్యాయన్నది విస్మరించలేని వాస్తవం. ఇప్పటికీ 38శాతం స్త్రీలు పని చేసే స్థలాల్లో వేధింపులకు గురవుతున్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలో లైంగిక హింస వ్యతిరేక కమిటీలు, సాధికారత కమిటీలు ఉండాలన్న విషయం ఇంకా పటిష్ఠంగా అమలులోకి రాలేదు, పెద్ద పెద్ద విద్యా సంస్థలలో ఈ కమిటీల ఊసే లేదు! ఉన్న చోట్ల ఒక పాలసీగా కాకుండా, మొక్కుబడిగా మాత్రమే ఉన్నాయి. సైబర్ కేసుల విషయం చూసినా అవి కూడా స్త్రీలకు వ్యతిరేకంగా జరిగినవే అధికం. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో స్త్రీల పరిస్థితి ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తెలంగాణ గడ్డ మీద, తెలంగాణ ఉద్యమాలలో స్త్రీల పాత్ర తక్కువేమీ కాదు కదా. నేడు విద్యా, వ్యాపార, కళల రంగాలలో ఉన్న మహిళలు ఎక్కువే అయినా స్త్రీల పైన నేరాలు అత్యధికంగా నమోదు అవుతున్నాయి. జాతీయ లెక్కల కంటే మనమే ముందున్నాము. 2019 లెక్కల ప్రకారం దేశంలో 7శాతం నమోదు అయితే తెలంగాణలో 14.8శాతం నేరాలు పెరిగినాయి, ప్రతిరోజూ కనీసం ముగ్గురు మహిళలు అత్యాచారానికి గురవుతున్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 18శాతం నేరాలు అత్యధికంగా నమోదయినాయి. అస్సాం తరువాత సైబర్ నేరాలు తెలంగాణలోనే ఎక్కువ. ఇక 2022 లెక్కలు తీస్తే ఈ నేరాలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఏం చేయాలి? మహిళలను మొక్కుబడిగా, పావలా వడ్డీ పథకాలకు, ఆసరా పింఛన్‌లకి కుదించకుండా అన్ని అభివృద్ధి పథకాల్లో, ప్లానింగ్‌లో వారిని సంపూర్ణ భాగస్వాముల్ని చేయాలి. జెండర్ సమానత్వ అవగాహన పెంచటం చిన్నప్పటి నుంచే కుటుంబం, పాఠశాలలోనే మొదలు కావాలి. భేటీ పడావో, భేటీ బచావో నినాదాలకు మాత్రమే కాకుండా ఒక ఉద్యమం లాగా ఆచరణలోకి రావాలి. ఆడపిల్లలకి, అన్ని వర్గాలలో ఉన్న పేద ఆడపిల్లలకి చదువుకున్నంత మేరకు ఉచిత విద్య ఇవ్వాలి. కళ్యాణలక్ష్మి పథకాలకంటే విద్యకి పెద్ద పీట వేయాలి, ఒకసారి ఆడపిల్ల తన కాళ్ళ మీద తాను నిలబడితే ఈ వరకట్నాల బెడద తగ్గుతుంది. వరకట్న, బాల్య వివాహాల నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలయేట్టు చూడాలి. గ్రామ స్థాయి నుంచి పట్టణం వరకు అన్ని ప్రదేశాలలోను ఒంటరి స్త్రీలకు రక్షణ, పిల్లలకి విద్య, పెద్ద వాళ్లకి ఉపాధి కల్పించాలి. స్త్రీలకి కేటాయించిన నిధులు పూర్తిగా స్త్రీల మీద మాత్రమే ఖర్చు చేయాలి. వన్ స్టాప్ సెంటర్ల మీద రాజకీయ, స్థానికుల జోక్యాలని తగ్గించాలి. అవి స్వతంత్రంగా పని చేసేటట్టు చూడాలి. మహిళా కమిషన్‌తో పాటు, దళిత ఆదివాసీ మహిళలకి ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయాలి. దేశంలో, రాష్ట్రంలో నమోదైన నేరాలలో వీళ్ళ మీదే అత్యధిక శాతం జరిగాయి. కనీసం అవి పోలీస్ స్టేషన్ల దగ్గర దాకా కూడా వెళ్లవు. ఒకవేళ వెళ్లినా వివిధ ఒత్తిడుల మూలంగా శిక్ష దాకా పోకుండానే ముగుస్తున్నాయి. వీళ్ళకి ప్రత్యేక కోర్టుల ద్వారా సత్వరమే న్యాయం జరిగేటట్టు చూడాలి. చివరగా ఈ దేశానికి సావిత్రి బాయి, ఫాతిమా టీచర్లని ఆదర్శ మహిళలుగా గుర్తించి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన కులనిర్మూలనకి స్త్రీల స్వేచ్ఛకి ఉన్న సంబంధాన్ని తెలుసుకొని ముందుకు వెళ్ళాలి. అప్పుడు మాత్రమే జెండర్ సమానత్వం సుసాధ్యమవుతుంది.

# అశాంతి అంచున ఆర్థికం!

ప్రస్తుతం మనం 'జనాభా లాభం' (డెమోగ్రాఫిక్ డివిడెండ్- ఒక దేశంలో పని చేసే వయసున్న జనాభా పెరగడం వల్ల జరిగే ఆర్థిక వృద్ధి) ప్రయోజనాలను పొందుతున్నాం. ఆహారోత్పత్తిలో సమృద్ధి, వైద్య విజ్ఞాన శాస్త్రాలలో పురోగతి ఫలితంగా ప్రజల సగటు జీవిత కాలం గణనీయంగా పెరిగింది. తత్ఫలితంగా 12 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల వారు ఏటా భారీ సంఖ్యలో కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్నారు. స్థూల దేశియోత్పత్తి (జీడీపీ)లో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని అపీ జే స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అధ్యయనం ఒకటి అంచనా వేసింది. ప్రపంచ స్థాయిలో జీడీపీ 1 శాతం పెరుగుదల ఉద్యోగాల సృష్టిలో 0.3 శాతం పెరుగుదలకు దారి తీస్తుందని మరో అధ్యయనం నిర్ధారించింది. మనం శీఘ్రగతిన 10 శాతం వృద్ధి రేటును సాధించినప్పటికీ ఉద్యోగితలో పెరుగుదల కేవలం 2 శాతం మాత్రమే ఉంటుంది. కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న యువజనులు అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం ఈ పరిమిత అభివృద్ధితో అసాధ్యం. 2022-23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయాలను గణనీయంగా పెంచారు. ఇవి సంపూర్ణంగా స్వాగతించాల్సిన కేటాయింపులు. అయితే మన యువజనులకు అవసరమైన ఉద్యోగాలు అన్నిటినీ సృష్టించడానికి ఈ సానుకూల చర్య దోహదం చేయదు. ఈ పరిస్థితులలో కొత్త ఉద్యోగాలను సమృద్ధిగా సృష్టించేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టవలసివుంది. వస్తూత్పత్తి, మేధోరంగ ఉద్యోగాల నిర్వహణకు రోబో, కృత్రిమ మేధ సాంకేతికతల వినియోగం అంతకంతకూ ఇతోధికమవుతున్నప్పటికీ మన యువజనులకు అధునాతన ఉద్యోగ నైపుణ్యాలను సంపూర్ణ స్థాయిలో సమకూర్చాలి. ఉదాహరణకు విద్యాబోధన విషయంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలు తప్పనిసరి. అలాగే ఆరోగ్యభద్రత విషయంలో రోగులు, డాక్టర్ల మధ్య కూడా అటువంటిది అనివార్యం. పర్యాటకరంగం విలసిల్లాలంటే హోటళ్ల నిర్వాహకులు, పర్యాటకుల మధ్య పరస్పర ప్రత్యక్ష సంబంధాలకు అమిత ప్రాధాన్యముంది. రోబోలు, కృత్రిమమేధ మూలంగా విద్యా, వైద్య, పర్యాటక రంగాలలో సంప్రదాయ ఉద్యోగాలు అంతరించిపోయే ప్రమాదం లేదు. సమస్యేమిటంటే సదరు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకునేందుకు చాలా ప్రయత్నం చేయవలసి ఉంది. అయితే మన యువజనులు ప్రభుత్వోద్యోగాలు పొందేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు! కారణమేమిటి? ప్రభుత్వోద్యోగాలు పొందినవారు మంచి సంపాదనపరులు కావడాన్ని వారు గమనిస్తున్నారు. ప్రభుత్వేతర ఉద్యోగాలలోని వారికి ఆదాయం అంతగా లేకపోవడమనేది కూడా వారిని ప్రభుత్వోద్యోగాల వైపే మొగ్గు చూపేలా చేస్తోంది. ఈ కారణంగా విద్యా, ఆరోగ్య భద్రతా, పర్యాటక రంగాల ఉద్యోగాలకు సంబంధించిన నైపుణ్యాలను సంతరించుకునేందుకు వారు పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. ఉత్పత్తి కార్యకలాపాలలో కార్మికులను భారీ సంఖ్యలో నియమించుకునేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన రెండో చర్య. ఒక నిర్దిష్ట పనిని కార్మికులచేత చేయించుకోవాలో లేక యంత్రాలచేత చేయించుకోవాలో పారిశ్రామికవేత్తలు నిర్ణయించుకోవల్సివుంది. ఉదాహరణకు సరుకుల రవాణా ట్రక్కులను లోడ్ చేయడమనేది యంత్రాలతో చేయించాలా లేక కార్మికులతో చేయించడమా? అనే విషయాన్ని తీసుకుందాం. సమర్థంగా, త్వరితగతిన పని పూర్తిచేసే కార్మికులు, అందునా తక్కువ కూలీకి లభ్యమైతే వారితో చేయించుకోవడం లాభదాయకమని పారిశ్రామికవేత్తలు భావిస్తారు. అయితే మన దేశంలో సంఘటిత కార్మికులకు కార్మిక చట్టాలు అనేక రక్షణలు కల్పిస్తున్నాయి. దీంతో వారిని సమర్థంగా పని చేయించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరో సమస్య కూడా ఉంది. కార్మిక సంఘాలు ఉత్పత్తి ప్రక్రియలకు తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నాయి. ఈ కారణంగా పారిశ్రామికవేత్తలు కార్మికుల కంటే యంత్రాలనే ఎక్కువగా ఉపయోగించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మార్గాంతరమేమిటి? కార్మిక చట్టాలను సరళీకరించడమే. ఒక యజమాని నిర్భయంగా గణనీయమైన సంఖ్యలో కార్మికులను నియమించుకోగల పరిస్థితిని కల్పించడం. అప్పుడు మాత్రమే పారిశ్రామికవేత్తలు మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతారు.యంత్రాలను తక్కువగాను, కార్మికులను ఎక్కువగాను ఉపయోగించుకునే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మరింతగా పన్ను మినహాయింపు కల్పించాలి. ఇది ప్రభుత్వం చేపట్టవలసిన మూడో చర్య. ఇక్కడ సమస్యేమిటంటే వస్తుసేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో అన్ని పరిశ్రమలకు ఒకే పన్ను రేటు ఉండడం. చిన్న పరిశ్రమలు పెద్ద పరిశ్రమలతో పోటీ పడలేవు. చిన్న పరిశ్రమల మార్కెట్లు అన్నీ అంతకంతకూ కార్పొరేట్ కంపెనీలకు బదిలీ అవుతున్నాయి. మరి ఉత్పత్తి కార్యకలాపాలలో రోబోలు, స్వయం చాలక యంత్రాలు, కృత్రిమ మేధను ఉపయోగించుకునేవి కార్పొరేట్ కంపెనీలే కాదూ? దీనివల్ల ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల అసాధ్యమవుతుంది. తత్కారణంగానే మన స్థూల దేశియోత్పత్తిలో 1 శాతం పెరుగుదల ఉద్యోగితలో 0.2 శాతం పెరుగుదలకు మాత్రమే కారణమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ వృద్ధి (0.3 శాతం) మన దేశంలో కంటే అధికంగా ఉందనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న పరిశ్రమలకు, పెద్ద పరిశ్రమలకు రెండు వేర్వేరు జీఎస్టీ రేట్లను ప్రవేశపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కెనడా, అమెరికాలలో అనేక జీఎస్టీ రేట్లు అమలులో ఉన్నాయి. అయినప్పటికీ వివిధ వస్తువులను ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఎటువంటి ఆటంకాలు, అవరోధాలు లేకుండా రవాణా చేయడం సాధ్యమవుతుంది. చిన్న పరిశ్రమలకు పన్ను రేటును తక్కువ స్థాయిలో నిర్ణయిస్తే అపుడు అవి పెద్ద పరిశ్రమలతో సమర్థంగా పోటీపడగలుగుతాయి. మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలుగుతాయి. మూలధన వ్యయాలను గణనీయంగా పెంచి 10 శాతం వృద్ధిరేటును సాధించినప్పటికీ, ఉద్యోగాల సృష్టిలో పెరుగుదల 2 శాతానికి మించి ఉండదు. ఇది, కొత్తగా కార్మిక విపణిలోకి ప్రవేశిస్తున్న మన యువజనుల ఉద్యోగ అవసరాలను ఏమాత్రం తీర్చలేదు. కనుక ఉద్యోగాలను సమృద్ధంగా సృష్టించేందుకు మనం ప్రత్యేక ప్రయత్నాలు చేయవలసిన అవసరముంది. ఇది జరగని పక్షంలో నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లిపోతుంది. అది సమాజంలో అంతులేని అశాంతికి దారితీస్తుంది.

# వివక్షతను రూపుమాపదాం: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



గుంటూరు. ప్రజాపాలన :సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపి మహిళా సర్వతోముఖభివృద్ధికి తోడ్పడటమే ధ్యేయంగా కృషి చేద్దామని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. మంగళవారం జనచైతన్యవేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభకు ముఖ్య అతిథిగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరై ప్రసంగించారు. సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవ రాయలు ప్రసంగిస్తూ భారతదేశంలో 1981లో శ్రామికులలో 33 శాతం మహిళలు ఉండగా నేడు 23 శాతం తగ్గినారని యాంత్రికీకరణ వలన ఈ పరిస్థితులు ఉత్పన్నమైనయన్నారు. భారతదేశంలో 1981లో మహిళా అక్షరాస్యత 25 శాతం ఉండగా నేడు 60 శాతానికి చేరడం గొప్ప పరిణామమన్నారు. 1981లో ఒక స్త్రీ సంతాన ఉత్పత్తి రేటు 4.77 ఉండగా నేడు 2.4 కీ తగ్గటం అభినందనీయమన్నారు. రాజకీయాలలో మహిళల పాత్ర మరింత పెరగాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా అనురాధ ప్రసంగిస్తూ మహిళలలో మనోబలం అధికంగా ఉంటుందని మదర్ తెరిస్సా, మలాల,సుధా నారాయణమూర్తి లాంటి వారి విజయాలను ప్రతి మహిళ పరిగణలోకి తీసుకోవాలన్నా రు. విద్యార్థినీలు క్రమశిక్షణతో చదివి పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి అధికారులుగా ప్రజలకు సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు. సభకు అధ్యక్షత వహించిన వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ చట్టసభలలో మహిళలు 24 శాతం మంది ఉండగా భారతదేశంలో కేవలం 7 శాతం మాత్రమే ఉండటం శోచనియమన్నారు. ప్రపంచ జెండర్ రిపోర్టు అంచనా ప్రకారం మహిళాల అభివృద్ధిలో ఇండియా 113 వ స్థానంలో ఉండటం మన వెనుక బాటు తనానికి నిదర్శనమన్నారు.

## యర్రంశెట్టివారి పాలెంలో మహిళా దినోత్సవ వేడుకలు



నరసాపురం, మార్చి 8 (ప్రజా పాలన ప్రతినిధి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళల యొక్క సాధికారత వారి అభ్యున్నతి మరియు నేటి సమాజంలో మహిళలు పోషిస్తున్న, పోషించవలసిన పాత్ర వంటి విషయాలపై పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం గ్రామంలోని మహిళా ప్రజాప్రతినిధులను గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, సచివాలయ వాలంటీర్లు, మరియు అంగన్వాడీ మహిళా ఉద్యోగులను గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), చవాకుల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి, పిట్టా రామారావు, క్లస్టర్ సెక్రటరీ వైవిఆర్ సత్యనారాయణ, సచివాలయ సెక్రటరీ కె రఘురామ్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో చీరాల చిచ్చర పిడుగులు విశేష ప్రతిభ

**అబ్బురపరిచిన భాష్యం విద్యార్థుల కరాటే విన్యాసాలు**



చీరాల : చిలకలూరిపేటలో షోటోకాన్ కరాటే వారు,నిర్వహించిన "ఇంటర్ స్టేట్స్ ఇన్విటేషనల్ కరాటే టోర్నమెంట్ " నందు, చీరాల భాష్యం స్కూల్ మరియు తోట కాత్యాయిని మెమోరియల్ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజేతలుగా పతకాల పంట పండించి, చీరాల కీర్తిని రాష్ట్ర వ్యాప్తంగా చాటి చెప్పారు. భాష్యం విద్యార్థుల కరాటే విన్యాసాలు అబ్బురపరిచాయి. యస్.తనుశ్రీ, వై.సాహితీ, ఏ.కీర్తి, సిహెచ్.పావని ప్రియ, పి.బాన్విక, ఏ.చరణ్ తేజ, యస్కె.పహిముల్లా, బి.విద్యాసాగర్సాయి, పి.శివరాంచరణ్, జి. శ్రీనివాస్, కె. సత్య రాఘవ, కె.భార్గవ్, సిహెచ్.దిలీప్ సాయిశ్రీనివాస్, యన్.బాలహిమకర్, డి.నాగరాజు లు గోల్డ్ మెడల్స్, బి.ఉత్తేజ్, డి.కృషకుశాల్,యస్.చంద్ర శ్రీనివాస్, యస్.కె.పహిమిద, యన్.పుష్కల్ లు సిల్వర్ మెడల్స్, కె.శ్రీను, కె.అభినవ్, పి.నిహాల్, బి.ప్రణీత్, వై.పూరచంద్రరావు, పి. దుర్గా మహేష్, యమ్.హర్షిత్ సాయివరుణ్, సిహెచ్.గోపిచరణ్, వి.తేజ, కె. ఈశ్వర్కుమార్, యన్.రమేష్ రెడ్డి, యన్. మంజుశ్రీ, యన్. శశాంక్, పి. కిషోర్, ఏ.హనుప్రసాద్.బ్రాంజ్ మెడల్స్ సాధించి, చీరాల కీర్తిని రాష్ట్ర వ్యాప్తంగా చాటి చెప్పారు. వీరిని చీరాల భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి, కరాటే కళను ప్రతి ఒక్కరు నేర్చుకుని శక్తివంతులు కావాలని, షుగర్, బి.పి. వంటి అనారోగ్య సమస్యలను, కరాటే నియంత్రణ చేస్తుందని తెలిపారు. భాష్యం లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ శిరీష, కరాటే ఇండియా కాంటినెంటల్ ప్రెసిడెంట్, బ్లాక్ బెల్ట్ 7వ డాన్, రెన్షి టి.వి.రమణ, విద్యార్థిని, విద్యార్థులను ప్రశంసించారు.

## రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు పద్మజ కి సన్మానం చేసిన ఆర్. ఓ. మోర్త్. యస్. కె. సింగ్



నరసరావుపేట.ప్రజాపాలన :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ ని విజయవాడలో ఉన్న మినిస్టరీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియూ హైవే మంత్రిత్వ శాఖ రాష్ట్ర అధికారి ఐన రీజినల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కలిపించే ఏకైక మహిళ ఆర్. కె. దుర్గ పద్మజ అని తాను స్వచ్ఛందముగా 2014 నుండి భారత ప్రభుత్వం మినిస్టరీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియూ హైవే వారు నిర్దేశించిన అంశాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేకార్యక్రమము లో ముందు ఉన్నారు అని, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా మహిళా యన్. జి. ఓ సంస్థలను ప్రోత్సాహం ఇస్తున్నా తరుణంలో మా రీజినల్ పరిధిలోని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. కె. దుర్గ పద్మజ ని ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించు కోవడం జరిగింది అని పేర్కొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కోన రామాదేవి



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :ఈ రోజు బాపట్ల వెలుగు కార్యాలయంలో ఐ టి సి మరియు "సెర్ప్ " ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మరియు బాపట్ల అగ్రికల్చర్ ఫామ్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి సతీమణి కోన రమాదేవి

## మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, రోశయ్యకు అసెంబ్లీలో కనీసం సంతాపం తెలపకపోవడం ఘోరంగా అవమానించడమే

**నవతరం పార్టీ జాతీయ కార్యదర్శి డా.గోదా రమేష్ కుమార్**



నరసరావుపేట.ప్రజాపాలన :లిఅసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న క్రమంలో మాజీ ముఖ్యమంత్రి,మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య కు కనీసం అసెంబ్లీలో సంతాపం కూడా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలపకపోవడం బాధాకరమని నవతరం పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ మేకపాటి గౌతం రెడ్డికి మాత్రం సంతాపం తెలిపి ఒక రోజు అసెంబ్లీలో సెలవు ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రిగా పని చేసిన రోశయ్య కు కనీసం సంతాపం కూడా తెలపకపోవడం దేనికి సంకేతమో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరముందని రోశయ్య, వైఎస్ఆర్ తో ఎంత సన్నిహితంగా ఉండే వారో ఎంత ఆప్యాయంగా, ప్రతి అంశంలో తోడుగా ఎలా ఉండేవారో ముఖ్యమంత్రి జగన్ కు తెలుసని ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా,తమిళనాడుమాజీ గవర్నర్ గా,ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఆర్థిక శాఖామంత్రిగా,ఎంపీగా పనిచేసిన ఆయనకు అసెంబ్లీలో సంతాపం తెలపకపోవడం సహించలేని ఘోరఅవమానమని అన్నారు.

## సాయిబాబా మందిరం 2వ వార్షికోత్సవం



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో సాయిబాబా మందిరం 2 వ వార్షికోత్సవం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఈ కార్యక్రమంలో బాపట్ల మండల అధ్యక్షుడు ముక్కామల శివ,ఆకురాతి రాజేశ్వరి, పట్టాభి రామారావు,అమరనాథ్, రాంబాబు రమేష్ తదితరులు.పాల్గొన్నారు

## కుటుంబ పోషణకు స్వశక్తిపై ఆర్థికంగా నిలద్రొక్కుకోవాలి: చీరాల సివిల్ కోర్టు జడ్జి యం.శుభవాణి



చీరాల : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, ప్రపంచ మహిళా దినోత్సవం సందరరేగా రోటరీక్లబ్లో మహిళా దినోత్సవవేడుకలు కనులపండువగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీరాల సివిల్కోర్టు జడ్జి యం.శుభవాణి విచ్చేసి మాట్లాడుతూ,1908లో అంతర్జాతీయ మహిళా దినో త్సవం ఏర్పాటుచేస్తే, ఐక్యరాజ్యసమితి 1975లో ఆమోదం తెలిపిందని,అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా మహిళాదినోత్సవం జరుపుకొం టున్నామన్నారు. మహిళలు, విద్య, ఉద్యోగ,రాజకీయరంగాలలో పురుషులతోపాటు,సమానంగా రాణించుచున్నారని,యింటిబాధ్యత, పిల్లల బాధ్య త చక్కగా మహిళలు నిర్వహించుచున్నారన్నారు. బ్యూటీషియన్ కోర్స్ నేర్చుకొని,కుటుంబ పోషణకు చేదోడు,వాదోడుగా ఉండాలన్నారు. మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా స్వయంకృషితో ఎదగాలన్నారు. జడ్జి చేతులమీదుగా అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించారు. మర్యాదపూర్వకంగా న్యాయమూర్తి శుభవాణిని అత్యంత ఘనంగా సన్మానించారు. ఇద్దరు నిరుపేదమహిళలకు వారి చేతులమీదుగా చీరలు అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకటసురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృ ష, ప్రముఖ సీనియర్న్యాయవాది బండారుపల్లి హేమంత్కుమార్, యం.వి.రామారావు,యస్.వి.స్వామి,తిరుపతిరావు,ఇన్నర్ వీల్క్లబ్ ప్రెసిడెంట్ టి.విజయలక్ష్మి, పద్మజా, సురేఖ, బ్యూటీషియన్ కోచ్ విజయలక్ష్మి, మహిళలు, న్యాయ విజ్ఞాన సేవా సదస్సు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిబద్ధతతో పని చేయాలి: జిల్లా కలెక్టర్ వి. ప్రసన్నవెంకటేష్




నర్సాపురం, మార్చి8 (ప్రజాపాలన ప్రతినిధి) : అధికారులు ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేసి స్పందన కార్యక్రమంపై బలమైన నమ్మకాన్ని కలగజేయాలని జిల్లా కలెక్టర్ వి. ప్రసన్నవెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో డివిజన్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంపై ప్రజలకు నమ్మకాన్ని కలగజేసి అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పనితీరులో నిర్లక్ష్యం కనపరచినా, అవకతవకలకు పాల్పడినా విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించని ఎడల సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. స్పందన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని ఆయన స్పష్టంచేశారు. పలు సందర్భాల్లో సమస్యల పరిష్కారం కోసం అందించిన అర్జీలను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) డా.బి. ఆర్.అంబేద్కర్, జెసి (హౌసింగ్ ) సూరజ్ గానోరే , జాయింట్ కలెక్టర్ (ఆసరా) పి పద్మావతి, సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాదం పంపిణీ



కారంపూడి... మార్చ్08. .ప్రజాపాలన... ప్రతినిధి : స్థానిక ప్రాథమిక వైద్య శాల లో శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల గవర్నమెంట్ హాస్పటల్ కు వచ్చే గర్భిణీ స్త్రీలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు సత్య సాయి బాబా సేవా సమితి సభ్యులు వారి మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్నామని సేవా కార్యక్రమాల్లో సత్యసాయిబాబా సేవా సమితి ముందు ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బాల కిషోర్ నాయక్ సేవా సమితి సభ్యులు కొల్లిపోర వెంకట సుబ్బారావు తుమ్మలపల్లి నాగేశ్వరరావు గనితి అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ జి. సుజాత కు ఘన సన్మానం



చిలకలూరిపేట:(ప్రజా పాలన)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ గోల్డ్ , వాసవి క్లబ్ ఫ్యామిలీస్ గ్రేటర్ క్లబ్ లా సంయుక్త ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండల తాసిహల్దార్ జి. సుజాతను ,వాసవి క్లబ్ సీనియర్ మెంబర్ వెల్లంపల్లి లక్ష్మీపార్వతి లను వాసవి క్లబ్ డివిజన్ చైర్మన్ చిలక చంద్రశేఖర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి కోట కృష్ణుడు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొప్పుల నాగేశ్వరరావు, ఆర్య వైశ్య కళ్యాణ మండపం కార్యదర్శి పొట్టిశ్రీరాములు, వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ కొలిశెట్టి శివసుబ్రమణ్యం, బాబుజి వృద్ధాశ్రమం నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం మహిళలకు పురుషులతో సమానంగా అన్నిహక్కులను కల్పించింది: బీసీ సంక్షేమసంఘం రాష్ట్రమహిళా వర్కింగ్ప్రెసిడెంట్ లక్ష్మి



చీరాల : భారత రాజ్యాంగం మహిళలకు,పురుషులతో సమానంగా అన్నిహక్కులను కల్పించిందని, కావున మహిళలు వంటగదులకే పరిమితం కాకుండా, అన్నిరంగాల్లో రాణించాలని, బిసి సంక్షేమసంఘం రాష్ట్రమహిళా వర్కింగ్ప్రెసిడెంట్ సూరగానిలక్ష్మినర్సింహారావు అన్నారు. మంగళ వారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందరరేగా, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,మంగళగిరిలోని మార్కండేయ కళ్యాణ మండపంలో, మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గౌరవఅతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహి ళా వర్కింగ్ ప్రెసిడెంట్ సూరగాని లక్ష్మి మాట్లాడుతూ,మానవ సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో విలువైనదని, సృష్టి స్థాపన స్త్రీతోనే సాధ్యమైదని, ఇలాంటి తరుణంలో ప్రస్తుతసమాజంలో స్త్రీలపై, మైనర్ బాలికలపై అత్యాచారాలు, గృహహింసలు,హత్యలువంటివి జరగటం అత్యంత బాధా కరం అన్నారు. ఇలాంటి ఘటనలను భూస్థాపితం చేయాలంటే, మహిళలు అందరూ ఉన్నతవిద్యను అభ్యసించడంతోపాటు రాజ్యాధికార దిశ గా అడుగులువేస్తూ,వారి హక్కులను పూర్తిస్థాయిలో వినియోగించుకునప్పుడే, మహిళలకు అసలైనభద్రత ఉంటుందని స్పష్టం చేశారు. ముందు గా పలు ప్రధానకూడళ్ళలో మహిళలుచేసిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగమల్లేశ్వరరావు, యువజనఅధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, యామామురళి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ప్రభుత్వానికి సేవలు అందించాలి - డీఎస్పీ శ్రీకాంత్



చీరాల : మహిళలు అన్నిరంగాల్లో ముందుండి, ప్రభుత్వానికి సేవలు అందించాలని రాష్ట్రప్రభుత్వం కూడా, అన్ని ఉద్యోగాలలో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని డీఎస్పీ శ్రీకాంత్ అన్నారు. మహిళాదినోత్సవాన్ని పురస్కరిం చుకొని,మహిళా కానిస్టేబుల్కు, గ్రామ సచివాలయం మహిళా పోలీసులకు, సబ్డివిజన్ పోలీసులు 3కె రన్ నిర్వహించారు. ఈ సందరరేగా చీరాలడీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వ హిస్తున్న మహిళాకానిస్టేబుల్కి, గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న,మహిళా పోలీసులకు చీరాల కారంచేడు రోడ్డులోని, దండుబాట రోడ్డు నుంచి స్వర వైపుకి 3కె రన్ నిర్వహించామన్నారు. 3కె రన్లో పాల్గొని గెలుపొందిన మహిళలను అభినందిస్తున్నామన్నారు. అదేవిధం గా గెలుపొందిన మహిళా కానిస్టేబుళ్లకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ విజయ్కుమార్, మహిళా కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిది



నరసాపురం, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా ప్రజా ప్రతినిధులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు. కేకు కట్ చేసి మహిళలకు పంచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని ఆయన కొనియాడారు. స్థానిక సంస్థలలో, నామినేటెడ్ పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ బర్రి లీలాశంకర్,మునిసిపల్ వైస్ చైర్మన్ కామన నాగిని బుజ్జి, కావలి రామసీత నాని, కౌన్సిలర్లు మల్లాడి శేషవేణి బుజ్జి, చిట్టూరి పద్మ కృష్ణ, కస్తూరి ఇందిరాదేవి, ద్వారా గంగాభవాని యర్రా లక్ష్మి శ్రీను, అభేదా సుల్తానా, చింతా మాలతి, సిర్రా కాంతమ్మ, పతివాడ పద్మ మార్కండేయులు, కాగిత దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

# అనన్య హాస్పటల్స్ లో "మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని"ఏర్పాటు చేయడం అభినందనీయం

## నరసరావుపేట సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎ.శోభారాణి

నరసరావుపేట.ప్రజాపాలన.ప్రపంచ మహిళా దినోత్సవము సంధర్భంగా నరసరావుపేట మరియు రూరల్ పరిధిలోని మహిళలందరికీ అనన్య హాస్పటల్ వైద్యురాలు డా. సింగరాజు విద్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయమని నరసరావుపేట సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎ.శోభారాణి గారు అన్నారు. ఈరోజు నరసరావుపేటలోని అనన్య హాస్పటల్స్ లో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ''మహిళా దినోత్సవము సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును కట్ చేసి మహిళలందరికీ వంచిపెట్టారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవము



సంధర్భంగా మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కాంక్షిస్తూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన డా.సింగరాజు విద్యకు దుశ్శాలువా కప్పి పూలమాల వేసి అభినందించారు. కరోనా సంక్షోభంలో ప్రజలంతా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కుంటున్న ఈ సమయంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు నిర్వహించి మందులను అంజేయడం శుభపరిణామమని కరోనా సంక్షోభ సమయంలో అనన్య హాస్పటల్స్ అధినేత డా.సింగరాజు సాయికృష్ణ, డా.సింగరాజు విద్యలు అందించిన సేవా కార్యక్రమాలు గొప్పవని అన్నారు.అనంతరం డా.సింగరాజు విద్య మాట్లాడుతూ నిరుపేదలకు సైతం కార్పోరేట్ వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని తాము నిర్వహించే సేవా కార్యక్రమాల భాగంగానే ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవము సంధర్భంగా మహిళలకు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు.అనంతరం డా.సింగరాజు విద్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నరసరావుపేట సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎ.శోభారాణి ని దుశ్శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100మంది మహిళలు పాల్గొని బి.పి,షుగర్,థైరాయిడ్, రక్తహీనత తదితర ఉచిత వైద్య సేవలనుపొంది సంబంధిత రక్తపరీక్షలను చేయించుకొని మందులను పొందారు. ఈ కార్యక్రమ అనంతరం మహిళలకు ఉచిత వైద్య సేవలందించిన డా.సింగరాజు విద్యను తెలుగు సేవా సమితి అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మరియు మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి మరియు సభ్యులు అమ్మా జిలాని,సతీష్, విశ్వేశ్వరరావు,బూదాల కళ్యాణ్, సింగరాజు ఫౌండేషన్ సెక్రెటరీ వీరవల్లి వంశీ,హనీఫ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## తెదేపా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



నరసాపురం, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పార్టీ పట్టణ అధ్యక్షురాలు కొలచన పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్దపీట వేసిందని తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మహిళలకు అనేక హక్కులు కల్పించారని తెలుగుదేశం పార్టీ మహిళలకు అండగా నిలిచి చిత్తశుద్ధితో పని చేస్తుందని డ్వాక్రా సంఘాలు, దీపం పథకం, మహిళలకు ఆస్తి హక్కు వంటి కార్యక్రమాలను ప్రతి ఒక్క ఆడబిడ్డను దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని అన్నారు. అనంతరం పార్టీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న తెలుగు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా మహిళ అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, బోరా చిన్నాయమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కడిమి శ్రీ హేమలత, కార్యదర్శి యూనిస్ బేగం, సీనియర్ నాయకురాలు అలవల తాయారు, బస్వాని నాగమణి, కావలివరపు ధనలక్ష్మి, పార్టీ నేతలు కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పాలూరి బాబ్జి, మల్లాడి మూర్తి, తాడివాడ రమేష్, ఎండి మౌలాలి, కడిమి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు మహిళలు తెదేపాలో చేరగా వారికి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చిన్నరాముడు పాలెంను సందర్శించిన మాలేపాటి



కావలి మార్చి 8 ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గంలోని తుమ్మలపెంట పంచాయితీ ,చిన్నరాముడు పాలెం గ్రామానికి మంగళవారం తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు పర్యటించారు.అనంతరం రాముల వారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ప్రజలతో కాసేపు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను దర్శించి విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు. తెలుగుదేశం పార్టీని తుమ్మలపెంట పంచాయితీని బలోపేతం చేయాలని రాబోయేది తమ ప్రభుత్వమేనని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రభుత్వం భద్రత కల్పించాలి: తెలుగుదేశం పార్టీ మహిళలు



చిలకలూరిపేట: (ప్రజా పాలన) మంగళగి రిలో ని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాల యం లో, రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా , చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి, చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ , పార్టీ నాయకురాలు పావులూరి అరుణ, మిద్దెలవనితా భాయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దిశ చట్టం పేరుతో ప్రచార ఆర్భాటాలు మినహా, అది ఆమోదం చేసుకుని అమలులోకి తీసుకొని వచ్చే దాఖలాలు ఒక శాతం కూడా ప్రయత్నం చేయకపోవడం దారుణం అన్నారు.

## స్త్రీలు, పురుషులు సమానంగా విధులు నిర్వర్తిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుంది: డా: కె.లలిత షిర్డీశ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : సోమవారం వెంకటేశ్వరపురంలో శ్రీ సాయి ధ్యాన యోగ మందిరం సౌజన్యంతో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్, పీఎంపీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జరిగిన వేడుకలలో ప్రముఖ గైనకాలజిస్ట్ డా. కె.లలిత షిర్డీశ మాట్లాడుతూ ప్రపంచంలో స్త్రీలు రోదసిలోకి వెళుతున్నారని, శాసనాలు చేయడంతోపాటు, దేశాలను పరిపాలిస్తున్నారని, శాస్త్రవేత్తలుగా, క్రీడాకారులుగా, రక్షణశాఖలో కూడా తమప్రతిభను చాటుతున్నారనిఅన్నారు. అన్నిరంగాల్లో విజయం సాధిస్తున్న మహిళలు ఇంకా నూన్యతాభావానికి లోనుకావడం విచారకర మన్నారు. జిల్లా పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 న జరుపుకుంటారని, మహిళలకు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అనేక రంగాలలో మహిళల భాగసౌమ్యాన్ని పెంచడంతోపాటు, వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి ఈ వేడుకలను జరుపుకుంటారన్నారు.అనంతరం నిర్వాహకులు డా. కె. లలిత షిర్డీశ, సిస్టర్ రమా, ఓ.జయ, డి.విజయ లక్ష్మి, పి.రమాదేవి, యస్.పెంచల లక్ష్మి, జె.రమాదేవి, సిహెచ్.వెంకట రమణి, యన్.రమాదేవి, యు.భారతి లకు శాలువాలు కప్పి, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చైర్మన్ షేక్ రసూల్, గీత ప్రబోదిక్ షేక్ నజీర్ భాష గురూజీ, పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, నరసాపురం ప్రసాద్, ఓ. మస్థానయ్య, షేక్ జిలానీబాషా, కె.శ్రీనివాసులురెడ్డి, సి.వీరయ్య, పెంచలయ్య, శంకర్ రావు, రాజేష్, నారాయణ, సుబాన్, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఉండి, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి మండలం ఉండి గ్రామంలో వైసీపీ సీనియర్ నేత గుండాబత్తుల సుబ్బారావు (హెడ్) ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పలు రంగాలకు చెందిన మహిళలను నూతన వస్త్రాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నేత, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, భీమవరం రూరల్ సిఐ నాగమురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని అటువంటి ముఖ్యమంత్రి ఉండడం మహిళలు చేసుకున్న అదృష్టమని అన్నారు. ప్రతి పథకాన్ని మహిళలకు లబ్ధి చేకూరే విధంగా చేపట్టారని అన్నారు. ఒక్క మహిళా దినోత్సవం రోజునే కాకుండా మహిళలను ప్రతిరోజు పూజించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు దాదాపు 60 శాతం రాజ్యాంగ పదవులు కల్పించామని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో ఉండి ఎస్ఐ రవికుమార్, భీమవరం రూరల్ ఎస్ఐ అప్పలరాజు, వైసీపీ నేతలు కొత్తపల్లి రమేష్ రాజు, అల్లూరి వెంకటరాజు, వాసుపల్లి విజయ్ కుమార్, శ్రీనివాస దొరబాబు, తోటరాముడు, పలువురు మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించాలి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి08: గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ోజు బాపులపాడు మండలం డెవలప్మెంట్ ఆఫీసర్ వారి కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి ఎం డి ఓ గారికి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది పంచాయితీ కార్మికులను ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి నల్లి.ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత ప్రజారోగ్యం పర్యావరణ కాపాడేందుకు ప్రాణాలు సైతం ఘనంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ము విశ్వ వాయువులు మా ఆరోగ్యం ఆరోగ్యాన్ని సైతం దెబ్బతీస్తున్న అనారోగ్యం పాలైనప్పుడు కనీసం ప్రభుత్వం నుండి గాని పంచాయతీ నుండి గానీ ఏ విధమైన వైద్య సహాయం అందలేదు అనారోగ్యానికి గురైనప్పుడు తప్పనిసరిగా సెలవులు పెడితే ఇచ్చే అరకొర వేతనాలు కోత విధిస్తున్నారు కరోనా మహమ్మారి తో యుద్ధం చేసి ప్రజారోగ్య ఆరోగ్యానికి హాని కలగకుండా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను గుణంగా మేము విధులు నిర్వహిస్తున్నారు గ్రామపంచాయతీలో యేండ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్నాము ప్రభుత్వం ప్రజాప్రతినిధులు గౌడు పట్టించుకోవడం లేదు కనీస వేతనం పథకాలు అమలు చేయాలని 1999లో జీవో ఎంఎస్ నెంబర్ 551 24 2017 వ తేదీన నమో నెంబర్ 31 93 బై 2 వేల పదిహేను ప్రకారము గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు 2.7 .2018 లో జీవో నెంబర్ 142 బై రెండు వేల పద్దెనిమిది 2019 ఫిబ్రవరి 8న జీవో నెంబర్ 132 .2 11 2020 ఎంఎస్ నెంబర్ 680 జీవో జారీ చేశారు అయినా నేటికీ అమలు జరగలేదు మా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు విన్నవించుకుంటున్నాను ( డిమాండ్స్) రాజకీయ వేధింపులు ఆపాలని పనిముట్లు రక్షణ పరికరాలు చెప్పులు సబ్బులు నూనె సకాలంలో అందించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు 10 లక్షలు సాధారణంగా ఐదు లక్షల రూపాయలు ఇల్లు మరియు కుటుంబ సభ్యులు ఉపాధి కల్పించాలని ఈఎస్ఐ పిఎఫ్ కల్పించాలని టెండర్ విధానాన్ని రద్దు చేయాలని పాదయాత్ర లో జగన్ మోహన్ రెడ్డి గారు పంచాయతీ కార్మికులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీ కార్మికుల ఐక్యత పోరాటం మరియు ఉధృతం చేయాలనే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు బంగారు బాబు సనపల సత్య రావు జాన్ సాల్మన్ రాజు లక్ష్మి వీరవల్లి బాపులపాడు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు సిఐటియు బాపులపాడు మండల కమిటీ

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉపసభపతి కోన రఘుపతి ఆదేశాలు మేరకు బాపట్ల భవనారాయణ స్వామి గుడి రోడ్ లో గలా వైసీపీ పార్టీ కార్యాలయంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాష్ పార్టీ మహిళలతో కలసి కేక్ కట్ చేయించి మహిళల గురించి స్త్రీ గొప్పతనం గురించి ప్రతి స్త్రీ ని మన సమాజంలో ఎలా గౌరవించాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ప్రతి స్త్రీ ని పట్ల గౌరవంగా, భావించాలన పలు అంశాలపై స్త్రీ గొప్పతనం గురించి మాట్లాడడం జరిగింది.

## నిరాశ్రయులైన బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన పామర్రు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మార్చి8:పామర్రు టౌన్ నందు 4వ వార్డ్, కొబ్బరి తోట విద్యుత్ ప్రమాదానికి గురై 3 పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి, కట్టుబట్టలతో బాధితులు క్షేమంగా బయటపడ్డారు ,నిరాశ్రయులైన వారిని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాలతో బాధితులకు పలు నిత్యవసర సరుకులు ( బియ్యం, కూరగాయలు,దుప్పట్లు) మరియు ఆర్థిక సహాయం అందజేసిన పామర్రు సర్పంచ్ శ్రీమతి కేతావత్ కస్తూరి గారు,ఉప-సర్పంచ్ శ్రీదేవిరెడ్డి బాల వెంకటేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అందజేసిన పామర్రు మండల జడ్పిటిసి శ్రీమతి కూనపరెడ్డి స్వరూపారాణి గారు, వైస్ ఎంపీపీ శ్రీమతి ఆరుముళ్ల రమాదేవి గారు మరియు ఆరేపల్లి శ్రీనివాసరావు గారు, పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మరెడ్డి అప్పి రెడ్డి గారు మరియు పామర్రు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు..

## మతిస్థిమితం లేని వారికి అండగా ఉంటున్న గన్నవరం పోలీసులు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి08: గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తులకు అండగా నిలిచిన గన్నవరం పోలీసులు మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను గన్నవరం సీఐ శివాజీ ఆదేశాల మేరకు తలనీలాలు తీయించి తల స్నానం చేయించిన గన్నవరం కానిస్టేబుల్ మణీంద్ర అనంతరం ఇద్దరు వ్యక్తులకు తినుబండారాలు అందజేసిన గన్నవరం పోలీసులు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



రాజు పాలెం ప్రజాపాలన :దీనమ్మ అండ్రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వీరమ్మ కానీ లో నడుస్తున్న డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ అనాధ పిల్లల ఆశ్రమం ఆవరణములో అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో దీనమ్మ అండ్రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కోశాధికారి గరికపాడు విజయలక్ష్మి శరణ్య సపోర్ట్ ఫౌండర్ తాలూరి రమాదేవి ఏఎన్ఎం శారద దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

## కొండమోడు గ్రామంలోని పి ఎస్ ఆర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



రాజుపాలెం ప్రజాపాలన :రాజుపాలెం మండలం పరిధిలోని కొండమోడు గ్రామంలోని పి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్స్ కే, నరసింహారావు బి, మస్తాన్ రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడుగురాళ్ల అభయ హాస్పిటల్ డాక్టర్ బి, లక్ష్మిరెడ్డి వికాస్ హాస్పిటల్ డాక్టర్ కె, ఝాన్సీ రాణి పిడుగురాళ్ళ మండలం కామేపల్లి ఎం పి యు పి పాఠశాల టీచర్ వెంకటరమణ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వారి సందేశాన్ని తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు చిన్నారులు మహిళా దినోత్సవం గురించి మాట్లాడగా వారికి డైరెక్టర్స్ నగదు రూపంలో చిరు బహుమతి అందజేశారు. అనంతరం ముగ్గురు ముఖ్య అతిథులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉపాధ్యాయులు గంగాధర్ కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




గుడివాడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుడివాడ పట్టణంలోని వన్టౌన్ పోలీస్స్టేషన్ ప్రాంగణంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది మరియు సచివాలయ మహిళా పోలీసులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పీ సత్యానందం మీడియాతో మాట్లాడుతూ ఉమెన్స్ డేను పురస్కరించుకొని నిపుణులైన మహిళా వైద్యులచే పోలీసు సిబ్బందికి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.. సమాజంలోని మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని డిఎస్పి సత్యానందం తెలిపారు. మహిళా లోకానికి డీఎస్పీ ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి:వైసిపి యువనేత కరణం వెంకటేష్



చీరాల : విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, అవకాశం ఉన్నంత వరకు గ్రామస్తులు సమస్యలు సత్వరమే పరిష్కరించేలా, అధికారులు తగినచర్యలు తీసుకోవాలని, అధికారులను, యువనేత కరణం వెంకటేష్ ఆదేశించారు. చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో, కార్డ్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో, ముఖ్యఅతిధిగా పాల్గొని, మహిళలకు ఒ టి యస్ పట్టాలను, వైసిపి యువనేత కరణం వెంకటేష్ పంపిణీ చేశారు. చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో పర్యటించి, గ్రామస్థులతో గ్రామంలో గల సమస్యలపై మాట్లాడారు. అనంతరం ,అంగన్ వాడి కేంద్రాన్ని ,ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి, మెరుగైన వసతులు కల్పించాలని,అధికారులను యువనేత కరణం వెంకటేష్ ఆదేశించారు.కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ జేడీ బేబిరాణి, తహసీల్దార్ మహేశ్వరి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ మనుపాటి వైషవి, నాదెండ్ల కోటేశ్వరరావు, పంచాయితీరాజ్ డి.ఇ.శేషయ్య, పంచాయితీ సెక్రటరీ మాధవి,బండారు జ్వాలా, మేడా వెంకట్రావు, ఐ సి డి ఎస్ సుబ్బలక్ష్మి, దేగల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో మహిళలే కీలకం: బి.బి.హెచ్ కళాశాల సంయుక్తకార్యదర్శి కె.నాగమాంబ



చీరాల : దేశ అభివృద్ధిలో మహిళల కీలకమని,నేటి మహిళలు నవభారత నిర్మాతలని, బి.బి.హెచ్ కళాశాల సంయుక్త కార్యదర్శి కె.నాగమాంబ అన్నారు.చీరాల సీనియర్ సిటిజన్స్ వెలోరే అసోసియేషన్ వారు నిర్వహించిన,అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతి థిగా పాల్గొని ప్రసంగించారు. వారి వారి వృత్తులలో అంకితభావంతో విశిష్ట సేవలు అందజేస్తున్న, మహిళా ఉద్యోగులను సన్మానించే అవకాశం రావటం, ఆనందంగా ఉందని చీరాల సీనియర్ సిటిజన్స్ వెలోరే అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు, ఉపాధ్యక్షులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏ.నాగవీరభద్రాచారి, అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధవృత్తులలో సేవలందించిన చీరాల సబ్‌ట్రెజరీ ఆఫీసర్ కె.భాగ్యలక్ష్మి చీరాల వైద్యశాల లో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ సుభాషిని, ఏపీయస్ ఆర్‌టిసి లో కండక్టర్గా పనిచేస్తున్న టి.ఉమామహేశ్వరిని సీనియర్ సిటిజన్ సంఘం ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గాదె హరిహరరావు, ఉపాధ్యక్షులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏ.నాగవీరభద్రాచారి, రామా రావు, శివ ప్రసాద్,దామర్ల బాపయ్య, మస్తాన్‌రావు, శివాంజనేయప్రసాద్, సంఘసభ్యులు పాల్గొన్నారు

## మహిళా ఉపాధ్యాయులకు మంచినీటి బాటిల్స్ అందజేత

**ఉపాధ్యాయులు జీవి రమణారావు**



చిలకలూరిపేట:(ప్రజా పాలన)పట్టణ ములోని పండరిపురం లోగల భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జీవి రమణారావు మహిళా ఉపాధ్యాయులకు మంచినీటి (స్టీల్ )బాటిల్స్ ఆంధ్ర చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.కె దీక్షితులు, పలువురు ఉపాధ్యాయులు,పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి తరలివెళ్లిన మహిళలు



నందిగామ మార్చ్ 8 ప్రజాపాలన ప్రతినిధి:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వేడుకలకు నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు- ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గార్ల ఆదేశాలతో నందిగామ నియోజకవర్గ మహిళా ప్రజా ప్రతినిధులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నా యకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారుఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళల అవ సరాలను గుర్తించి- మహిళా సాధికారత సాధించే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని , అదేవిధంగా నామినేటెడ్ పదవుల లో , రిజర్వేషన్లలో , నామినేటెడ్ వర్కు లలో సగానికిపైగా మహిళలకు అవకాశం ఇస్తూ మహిళాభ్యుదయానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి మహిళా లోకం ఉంటుందని తెలిపారు , అదేవిధంగా మహిళలకు అన్ని రకాలుగా భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు , ముఖ్యమంత్రి ఆలో చనలకు- ఆశయాలకు అనుగుణంగా నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన రావు - ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నియోజకవర్గంలో మహిళలకు పెద్దపీట వేస్తూ - రాజ కీయంగా, ప్రభుత్వ పరంగా పలు అవకాశాలు కల్పి స్తూ అన్ని రంగాల్లో మహిళలు రాణించే విధంగా వారి కి ప్రోత్సాహం కల్పిస్తున్నారని తెలిపారుఈ కార్యక్ర మంలో నందిగామ నియోజకవర్గ మహిళా ప్రజా ప్రతి నిధులు , మహిళా నాయకులు పాల్గొన్నారు

## అమలాపురం.. లాంగ్ మార్చ్ చేసిన అంబేద్కరీయులు

- ◆ కోనసీమ జిల్లా పేరును అంబేద్కర్ జిల్లాగా మార్చాలని డిమాండ్
- ◆ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో కదలివచ్చిన అంబేద్కరియులు
- ◆ ఇద్దరు మాజీ ఎంపీలు ఒక మాజీ మంత్రి మద్దతు

అమలాపురం :అమలాపురం పట్టణంలో అధిక సంఖ్యలో అంబేద్కరియులు, దళిత వర్గ నాయకులు, కొందరు స్థానిక సంస్థల ప్రతినిధులు లాంగ్ మార్చ్ పేరుతో అమలాపురం పట్టణ ప్రధాన వీధుల్లో సోమవారం కదం తొక్కారు. మాజీ ఎంపీ హర్షకుమార్, మాజీ, మాజీ ఎంపీ మహేశ్వరరావు, మంత్రి గొల్లపల్లి, డి ఎం ఆర్ శేఖర్, రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ ఈ లాంగ్ మార్చ్ లో పాల్గొని అంబేద్కరియులుకు మద్దతు తెలిపారు. వివరాల్లోకి వెళితే.... రాష్ట్రంలో కొత్త జిల్లాలు పునర్విభజనలో భాగంగా అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం కొత్త జిల్లాగా ఏర్పాటు చేసి, దీనికి కోనసీమ జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేసింది. అయితే నూతన జిల్లాకు అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేయాలని అధిక సంఖ్యలో అంబేద్కరియులు, దళితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంట్లో భాగంగా అంబేద్కర్ జిల్లా సాధన సమితి ఏర్పడింది. ఈ సమితి ప్రతినిధులు, కొందరు రాష్ట్ర మంత్రులు, కొందరు ఎమ్మెల్యేలు రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికాంులకు వినతి పత్రాలు అందజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోవడంతో సమితి ఆధ్వర్యంలో లాంగ్ మార్చ్ పేరుతో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన రోజు ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా ఈ నిరసనను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్ళాలని సమితి భావించినట్లు తెలుస్తోంది.

**జై భీమ్ పేరుతో మారుమ్రోగిన పట్టణ ప్రధాన వీధులు**

అంబేద్కర్ జిల్లా సాధన సమితి పిలుపుమేరకు అమలాపురం పార్లమెంటరీ నియోజవర్గ పరిధి లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన అంబేద్కరియులు జై భీమ్.... జై అంబేద్కర్.... అంబేద్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని నినాదాలతో పట్టణ ప్రధాన వీధుల్లో లాంగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణ నలువైపులా ఉన్న ఈదరపల్లి, వంతెన నల్ల వంతెన, ఎర్ర వంతెన, బోడస్కోరు వంతెన మీదుగా అంబేద్కరియులు, దళిత సంఘాల నాయకులు పట్టణ ప్రధాన వీధుల మీదుగా లాంగ్ మార్చ్ నిర్వహించుకుంటూ గడియార స్తంభం చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. బహిరంగ సభకు అనుమతి లేకపోవడంతో జై భీమ్ నినాదాలతో లాంగ్ మార్చ్ ముగించారు.

**భారీ బందోబస్తు ఏర్పాటు**

అంబేద్కరియులు లాంగ్ మార్చ్ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అమలాపురం డీఎస్పీ ఎం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సి ఐ బాజిలాల్ తన సిబ్బంది, కోనసీమ లోని వివిధ స్టేషన్ల సిబ్బందితో పలుచోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి బందోబస్తు పర్యవేక్షించారు. కాకినాడ నుండి ప్రత్యేక పోలీసు బలగాలను సోమవారం ఉదయానికి అమలాపురం చేరుకున్నాయి. పట్టణానికి నలువైపులాతో పాటు ఆర్టిసి బస్టాండ్, గడియార స్తంభం సెంటర్, ముమ్మిడివరం గేట్ ,హై స్కూల్ సెంటర్,కొంకపల్లి సెంటర్ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జిల్లా సాధన సమితి నాయకులు, డిబి లోక్, ఇసుకపట్ల రఘుబాబు, ఎం ఏ కె భీమారావు, పెనుమాల చిట్టిబాబు,నాగబత్తులప్రసాదరావు, ఉండ్రు బాబ్జి పలువురు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులు అత్యధిక సంఖ్యలో దళిత యువకులు వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్ షిప్ కోచింగ్ ఇస్తున్న ఉపాధ్యాయులకు విశ్రాంత ఉపాధ్యాయురాలు తనయులు ఆర్థిక సహాయం



చిలకలూరిపేట: (ప్రజా పాలన) పట్టణ ములోని పండరిపురం లోగల భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభగల విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కోచింగ్ ఇస్తున్న ఉపాధ్యాయులు హరికృష్ణ కి పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయురాలు సిహెచ్ కనికరం తనయులు అనిల్ కుమార్, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జీవి రమణారావు, సూపర్వైజర్ కె.కె దీక్షితులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ సంస్థలలో 50శాతం మహిళలకు సీట్లు, పదవులు యివ్వటమనేది గొప్ప విషయం



వేటపాలెం : ప్రభుత్వ రంగ సంస్థలలో 50శాతం మహిళలకు సీట్లు, పదవులు యివ్వటమనేది గొప్ప విషయం అని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు.పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, వేటపాలెం జిల్లా బాలికోన్నత పాటశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.యీ సందరరేగా పాటశాల ప్రధాన ఉపాధ్యాయుడు దుర్గా ప్రసాద్ గారు అధ్యక్షతన బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసినారు.సంఘఅధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లా డుతూ, మహిళా సాధికారత అభివృధి పాటుపడాలి అని కోరుతూ మాతృదేవోభవ అన్నతరువాతనే పితృదేవోభవ అంటారని, భారతదేశంలోని అన్నీ సంస్థల అభివృద్ధికి స్త్రీ ప్రధానపాత్ర పోషిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ప్రభుత్వరంగ సంస్థలలో 50శాతం మహిళలకు సీట్లు, పదవులు యివ్వటమనేది గొప్పవిషయం అని అన్నారు. దేశాభివృద్ధికి మహిళల విద్యాభివృద్ధి ప్రధానం అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయునిలను సత్కరించారు. కార్యక్రమంలో సంఘసభ్యులు వంకా శ్రీనివాసరావు,నాగంజనేయులు, మహిళాసభ్యులు ప్రత్తి అనంత లక్ష్మీ, పెనుగొండ సత్యవాణి, వెంకట భారతి, గొడవర్తి రామకృష, సరళాదేవి, వ్యాసశ్రీ, జానమ్మ,ఉమ్మమహెస్వరి, సుబ్బలక్ష్మీ, విజయ లక్ష్మీ, ప్రసాద్, మురళీ కృష తదితర ఉపాధ్యాయ సిబ్బంది, బాల బాలికలు పాల్గొన్నారు.

## మహిళలు -మహారాణులు



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి :ఉయ్యాల ఊపే చెయ్యి ప్రపంచాన్ని ఏల గలదు అని సీనియర్ ఉపాధ్యాయులు ఈ.పోలీస్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమము ఎంపీపీఎస్ కర్లపాలెం పాఠశాలలో ఘనముగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు. కె వి మహాలక్ష్మి,ఎం.ఇందుమతి, యం.వీర జ్యోతి, జి. అజంతా రాణి,శారద,పాఠశాల వైస్ చైర్మన్ కే.లక్ష్మీ దుర్గ తదితరులను ఘనంగా సన్మానించారు.

## మహిళల స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల పట్ల ప్రభుత్వం ఉదాసీనత పనికిరాదు

### మేధా పాట్కర్, కన్వీనర్, జాతీయ ప్రజా ఉద్యమాల ఐక్యవేదిక



అనంతపురం : ప్రపంచ స్థాయిలో మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్న వ్పటికీ ఆర్థిక అసమానతల తో పాటు అనేక అంశాలలో స్త్రీలు వంచించ పడుతున్నారు ప్రముఖ పర్యావరణ వేత్త మేధాపాట్కర్ అన్నారు. ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాసైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం. సురేష్ బాబు గారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గూగుల్ మీట్ సమావేశంలో ముఖ్య వక్త గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేధా పాట్కార్ మాట్లాడుతూ స్త్రీలు ప్రపంచ స్థాయిలో అనేక రంగాల్లో ఎన్నో ఘనతలు సాధించినప్పటికీ ఆర్థిక అసమానతలు పౌష్టికాహారం లోనూ, స్త్రీ పురుష, అసమానతలను ఇప్పటికీ ఎదుర్కొంటున్నారని స్త్రీలపై జరిగే అత్యాచారాలకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి, ప్రభుత్వం స్త్రీల గురించి చేసే చట్టాలు అనేక మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందని, లైంగికంగా, గృహ హింస పరంగా వేధించే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని, స్వచ్ఛంద సంస్థలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్త్రీలకు ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, హక్కులు ఉంటాయని సమాజం పూర్తిస్థాయిలో గుర్తించడం లేదు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో పురుషులతో సమానంగా మానవ హక్కులు అనుభవించనీయకుండా స్త్రీ ఆంక్షలకు, లింగ వివక్షతకు గురవుతోంది.దాదాపు శతాబ్దానికి ముందు నుంచే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు మార్చి 8వ తేదీని మహిళలకు ప్రత్యేక రోజుగా గుర్తిస్తున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలన్న ఆలోచన క్లారా జెట్కిన్ అనేమహిళది. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సదస్సులో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 2011లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శతాబ్ది వేడుకలు కూడా జరిగాయి. సాంకేతికంగా చెప్పాలంటే ఈ ఏడాది జరిగేది 111వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం.పనికి విలువ లేదు, జీతం ఉండదు మహిళలు చేసే ఇంటి పని, సేవలు, నిర్వహించే కుటుంబ బాధ్యత మొదలైనవన్నీ ఇంటి ఆర్థిక పరిస్థితికి వెన్నుదన్నుగా ఉన్న కుటుంబాలను నిలబెడతాయి. కానీ ఇవేవీ కూడా అధికారికంగా "పని" అని గుర్తింపు పొందవు.మహిళలు చేసే పనికి ఎప్పుడు విలువ ఉండదు. జీతం భత్యం లేని పని, పరిహారం చెల్లించక్కర్లేదు కాబట్టి బెంగ పడాల్సిన అవసరం లేదు. అంతే కాకుండా, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విషయంగా పరిగణిస్తారు.మహమ్మారి వలన ప్రపంచానికి ఒక విషయం బాగా తెలిసి వచ్చింది, మహిళలు నిర్వహించే కుటుంబ బాధ్యతలు, ఇంటి పని సామాజిక భద్రత కారణమని, మిగతావారు బయటికెళ్లి సంపాదించుకుని రావడానికి తోడ్పడుతున్నాయి అర్థమైంది. కానీ దీనికి చెల్లిస్తున్న మూల్యం చాలా విలువైనది, కుటుంబ సంరక్షణ భారాన్ని మోస్తున్న మహిళల అభివృద్ధి కుంటుపడింది. విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. ఆనాటిస్త్రీ సంఘ సంస్కర్తలు సావిత్రీబాయి ఫూలే, పండిత రమాబాయి, అరుణ అసఫ్ అలీ, స్వర్ణ కుమారి దేవి, లక్ష్మి సెహగల్, మొదలుకొని నేటి ఉద్యమకారులు మేధా పాట్కర్ పోరాటాలను మహిళలు ఆకళింపు చేసుకోవాలని వక్తలు కోరారు ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, ప్రజాసైన్స్ వేదిక జాతీయ నాయకులు డా. మువ్వా రామారావు, ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, పశ్య పద్మ, డా. ఫరీదా,బేగం, సమత కన్వీనర్ డా ఆషా దేవి, విజయలక్ష్మి, ప్రజా గాయకుడు ఎస్ కె లెనిన్ బాబు , శరత్ బాబు, నాగేంద్ర ప్రసాద్, నవీన్, నాగరాజు, కస్తూరి ప్రభాకర్ కొడారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్తగా దాసన్నగారి జ్యోతికి పురస్కారం



అనంతపురం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు వివిధ రంగాలలో సేవలందిం చిన ఉత్తమ మహిళా వేత్తలకు,వై య స్సార్ కడప నగరంలో,వైయస్సార్ కన్వెన్షన్ హాలు నందు, ప్రముఖ సంస్థలు YEEWA హిందీ సేవాసదన్ మహా సేవా సదన్ వారి సంయుక్త నిర్వహణలో ప్రతిష్టత్మకంగా పురస్కారాలు అందించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం నుండీ, జె కే ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీమతి డి జ్యోతి గారిని ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్తగా అవార్డు ప్రదానం చేస్తూ, శాలువా, జ్ఞాపిక తో సత్కరించారు.



అవార్డు తీసుకుంటున్న గౌతమి, జె సి రెవెన్యూ కడప



# మెట్రో నగరాల్ని 'ఆర్ ఆర్ ఆర్' మళ్లీ టార్గెట్ చేస్తుందా?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్- యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన పాన్ ఇండియా చిత్రం 'ఆర్ ఆర్ ఆర్' మార్చి 15న రిలీజ్ కి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. దీంతో యూనిట్ మళ్లీ ప్రచారం పనులకు సమాయత్తం అవుతోంది. రిలీజ్ కి ఇంకా రెండు వారలే సమయం ఉంది. దీంతో సినిమాని మళ్లీ జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు ముమ్మరం చేయబోతున్నారు. రిలీజ్ కి రెడీ అయి వాయిదా పడిన సినిమా కాబట్టి కేవలం ప్రచారం మాత్రమే బ్యాలెన్స్ ఉంది. ఉన్న సమయంలో సినిమాకి వీలైనంత బజ్ తీసుకురావాలి. మంచి ఓపెనింగ్స్ రాబట్టాలి. ఇదే 'ఆర్ ఆర్ ఆర్' ముందున్న తక్షణ కర్తవ్యం. అయితే మునిపటంత ఊపు ఇప్పుడు కనిపిస్తుందా? అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ చేయాలని భావించిన టీమ్ అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. ముంబై..చెన్నై..హైదరాబాద్ లో ప్రత్యేక ఈవెంట్లను సెలబ్రేట్ చేసింది. చరణ్..తారక్.. అలియాభట్.. రాజమౌళి అంతా ప్రత్యక్షంగా హాజరయ్యారు. అందుకోసం కోట్ల రూపాయలు ప్రచారానికే ఖర్చు చేసారు. అలియాభట్ గత సారి 15 రోజులు ప్రచారం కోసం కేటాయించింది. అందుకు కేవలం ఆమెకే అక్షరాలా 3 కోట్ల వరకూ ఖర్చు అయిందని సమాచారం. ఫ్లైట్ టిక్కెట్లు..హొటల్ బిల్స్..ఆమె వ్యక్తిగత సిబ్బంది.. ఇలా మొత్తంగా నిర్మాతలకు తడిపి మోపుడైంది. 300 కోట్లు పెట్టి సినిమా చేసిన నిర్మాతలకు 3 కోట్లు పెద్ద మ్యాటర్ కాదు గానీ...ఏదైనా ఖర్చు ఖర్చే కాబట్టి లెక్కించక తప్పదు. కానీ సినిమా అనూహ్యంగా వాయిదా పడటంతో ఆ ఖర్చు..శ్రమ బూడిదలో పోసిన పన్నీరైంది. అయితే మార్చి 25 రిలీజ్ ని ఆ రేంజ్ లో ప్రచారం చేస్తారా? లేక! తూతూ మంత్రంగా కానిచ్చేస్తారా? అన్నది తెలియదు గానీ ఆ రేంజ్ లో పూనుకుంటే మాత్రం ఖర్చు తప్పదు.గత సారి ఈ సినిమాని బాలీవుడ్ లో ప్రత్యేకంగా ప్రమోట్ చేసారు. అక్కడి మీడియాకి ప్రత్యేక ఇంటర్వ్యూలు..టీవీ షోల్లో పాల్గొని ఛాన్సు దొరికనప్పుడల్లా 'ఆర్ ఆర్ ఆర్' కి రీచ్ తీసుకొచ్చే ప్రయత్నం చేసారు. చెన్నైలోని ఈవెంట్ నిర్వహించి పాన్ ఇండియా చిత్రాన్ని వీలైనంత చేరవేసారు. అయితే మరోసారి ఆ ప్రాంతాల్ని మళ్లీ చుట్టేసే అవకాశమైతే కనిపిస్తుంది. సినిమా బాధ్యతలన్ని రాజమౌళి తీసుకున్నారు కాబట్టి..రిలీజ్ వరకూ అయనదే బాధ్యత.ప్రచారం కోసం ఆయన ప్లానింగ్ వేరుగా ఉంటుంది. అన్ని కోట్లు ఖర్చు పెట్టి చేసినా సినిమాని చివరి నిమషంలో అశ్రద్ధ చేసే అవకాశం లేదు. చరణ్..ఎన్టీఆర్.. అలియాని వెంట పెట్టుకుని మళ్లీ అన్ని మెట్రో సిటీలను తిరిగేయడం పక్కా. 'బాహుబలి' టార్గెట్ గా బరిలోకి దిగే సినిమా 'ఆర్ ఆర్ ఆర్'. కాబట్టి ప్రచారం ఖర్చు విషయంలో ఏమాత్రం తగ్గేదేలా అని అభిమానులు భావిస్తున్నారు. మరి జక్కన్న మనసులో ఏముందో.

# మహేష్ ఖాతాలో మరో రికార్డు




సూపర్ స్టార్ మహేష్ బాబు సర్కారు వారి పాట షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. భారీ అంచనాల నడుమ ఈ సినిమా ను పరశురామ్ తెరకెక్కిస్తున్న విషయం తెల్సిందే. రికార్డు స్థాయి వసూళ్లను దక్కించుకున్న సరిలేరు నీకెవ్వరు సినిమా తర్వాత మహేష్ నుండి రాబోతున్న సినిమా అవ్వడంతో సర్కారు వారి పాట సినిమా పై అంచనాలు ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉన్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.సర్కారు వారి పాట సినిమా స్థాయిని మరింతగా పెంచేలా సంగీత దర్శకుడు థమన్ అద్భుతమైన ట్యూన్స్ ను రెడీ చేశాడు. ఇప్పటికే అందులో నుండి ఒకటి కళావతి అంటూ వదిలాడు. మహేష్ బాబు ఇమేజ్ కు మరియు ఆయన అభిమానులకు తగ్గట్లుగా కళావతి సాంగ్ ఉంది. పాటకు తగ్గట్లుగా మహేష్ బాబుకు సెట్ అయ్యే మంచి స్టెప్పులను శేఖర్ మాస్టర్ కంపోజ్ చేశాడు. ఓవరాల్ గా కళావతి పాట లోని సంగీతం.. సాహిత్యం మరియు కొరియోగ్రఫీ అన్ని కూడా బాగున్నాయి.కళావతి డాన్స్ ఛాలెంజ్ ను మహేష్ కూతురు సితార ఇన్ స్టా లో షేర్ చేయడం తో అనూహ్యంగా పాట గురించి మరింత చర్చ జరిగింది. అంతే కాకుండా ఇన్ స్టా.. ఫేస్ బుక్.. యూట్యూబ్ ఇలా ప్రతి చోట కూడా షార్ట్ వీడియో ల రూపంలో కళావతి హడావుడి చేసింది.అద్భుతమైన కళావతి పాటను అన్ని విధాలుగా ప్రేక్షకులు ఆదరించారు. యూట్యూబ్ లో ఈ పాట ఏకంగా 70 మిలియన్ ల వ్యూస్ ను దక్కించుకుని అరుదైన మైలు రాయి చేరింది.పాట విడుదల అయిన తక్కువ సమయంలోనే ఈ స్థాయి వ్యూస్ ను దక్కించుకోవడం అంటే మామూలు విషయం కాదు. పాటకు తెలుగు ఇండస్ట్రీలో అత్యంత స్పీడ్ గా మిలియన్ లైక్స్ దక్కాయి. ఇప్పుడు 70 మిలియన్ల వ్యూస్ కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీ లో రికార్డు గా మహేష్ బాబు అభిమానులు చర్చించుకుంటున్నారు. కీర్తి సురేష్ మరియు మహేష్ బాబులు అందంగా కనిపించడంతో పాటు పాట తెరకెక్కించిన స్టైల్ కూడా చాలా బాగుందంటూ ప్రశంసలు దక్కుతున్నాయి.కళావతికి సోషల్ మీడియాలో విపరీతమైన పబ్లిసిటీ దక్కడం వల్ల యూట్యూబ్ లో అత్యధికంగా ఆధరణ లభించింది. 70 మిలియన్ల వ్యూస్ ను తక్కువ గ్యాప్ లోనే రాబట్టడంతో మహేష్ బాబు అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ పాట ఎలా అయితే హడావుడి చేస్తోందో రాబోయే పాటలు అంతకు మించి అన్నట్లుగా ఉండాలని థమన్ ను మహేష్ బాబు అభిమానులు కోరుతున్నారు.ఇక థమన్ గత కొన్ని రోజులుగా రెండవ పాట గురించి అప్డేట్స్ ఇస్తూ వస్తున్నాడు. ఆ పాట మాస్ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టే విధంగా ఉంటుందని అంటున్నారు. మహేష్ బాబు ఇమేజ్ కు తగ్గట్లుగా ఒక మంచి నీట్ మాస్ బీట్ ను దర్శకుడు పరశురామ్ ఎంపిక చేశాడు. థమన్ ఇచ్చిన ఆ సంగీతంకు యూత్ ఆడియన్స్ ఫిదా అవ్వడం ఖాయం అంటూ యూనిట్ సభ్యులు నమ్మకంగా ఉన్నారు. ఈ సినిమాను మే 12వ తారీకున భారీ ఎత్తున విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే.

# హాలీవుడ్ లోకి స్టార్ హీరోయిన్ ఆలియా భట్.!

మన ఇండియా సినిమా దగ్గర ఉన్నటువంటి స్టార్ హీరోయిన్స్ లో బాలీవుడ్ స్టార్ నటి ఆలియా భట్ కూడా ఒకరు. తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకునే ఆలియా రీసెంట్ గా అయితే లేడీ ఓరియెంటెడ్ చిత్రం "గంగూబాయి కతియావాది" తో వచ్చి మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.మరి ఇదిలా ఉండగా ఇంకో పక్క భారీ పాన్ ఇండియా సినిమా "రౌద్రం రణం రుధిరం" తో ఈ మార్చ్ లో పాన్ ఇండియా సినిమా దగ్గరకి రానుండగా తాజాగా తాను ఓ భారీ అనౌన్సమెంట్ ని చేసింది. తాను హాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నట్టుగా లేటెస్ట్ గా కన్ఫర్మ్ చేసింది.మరి దీని వివరాల్లోకి వెళితే ప్రపంచ దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ చిత్రం "హార్ట్ ఆఫ్ స్టోన్" అనే సినిమాలో కీలక పాత్ర చేసేందుకు తాను రెడీ అయ్యినట్టు తెలిపింది. అలాగే ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటి "వండర్ విమెన్" ఫేమ్ గల్ గడోత్ కూడా నటిస్తుండడం విశేషం. దీనితో ఈ భారీ అనౌన్సమెంట్ ఇండియన్ సినిమా దగ్గర ఆసక్తిగా మారింది.



# 'రాధేశ్యామ్' పెయిడ్ ప్రీమియర్ కోసం ఫ్యాన్స్ ఒత్తిడి!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నటించిన రాధేశ్యామ్ మార్చి 11న రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. రిలీజ్ కి ఇంకా మూడు రోజులే సమయం ఉంది. దీంతో అభిమానుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది. తొలి షో ఎప్పుడు చూద్దామా? అన్న ఎగ్జైట్ మెంట్ రెట్టింపు అవుతోంది. కౌంట్ డౌన్ గంటల్లో మొదలవ్వడంతో ఎగ్జైట్ మెంట్ పెరిగిపోతుంది. దీంతో అభిమానుల నుంచి మేకర్స్ కి తీవ్రమైన ఒత్తిడి సైతం ఎదురవుతున్నట్లు కనిపిస్తోంది.మార్చి 11కి ముందుగానే మార్చి 10వ తేదీ సాయంత్రం నుంచే తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ పెయిడ్ ప్రీమియర్ షోలు వేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అభిమానుల ఎగ్జైట్ మెంట్ లో తప్పులేదు. మేకర్స్ ప్రభుత్వం అనుమతులు తీసుకుని వేసే అవకాశం ఉంది. తద్వారా రిలీజ్ కి ముందే భారీ ఓపెనింగ్స్ దక్కుతాయి.వీలైనంత త్వరగా సినిమా చూడాలన్న కుతుహలంలోనే అభిమానులు ప్రీమియర్ కి డిమాండ్ చేస్తున్నారు. చాలా కాలంగా ఎదురుచస్తున్న సినిమా కాబట్టి ఓపెనింగ్స్ విషయంలో ఎలాంటి ఢోకాలేదు. భారీగానే ఓపెనింగ్స్ దక్కుతాయి. అయితే దర్శక-నిర్మాతలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని తెలుస్తోంది. అందుకు గల కారణాలు పక్కనబెడితే ఇది రెగ్యులర్ కమర్శియల్ సినిమా కాదు. డిఫరెంట్ జానర్ లవ్ స్టోరీ. 1970-80 కాలం నాటి పిరియాడిక్ లవ్ స్టోరీ.ఇందులో ట్విస్టులు కథని మలుపు తిప్పడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్క్రీన్ ప్లే కూడా గ్రిప్పింగ్ టఫ్ గా ఉంటుంది. సినిమా లో యాక్షన్ సన్నివేశాలు చాలా పరిమితంగానే కనిపిస్తున్నాయని రెండు ట్రైలర్లతోనే అర్థమవుతోంది. లవ్ స్టోరీనే సినిమాలో ప్రధానంగా హైలైట్ అవుతున్నట్లు ప్రచార చిత్రాల ద్వారా అర్థం పడుతుంది. ఓ రకంగా ఇది ప్రయోగాత్మక చిత్రంగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇలాంటి సినిమాకి పెయిడ్ ప్రీమియర్ లు వేస్తే రిలీజ్ కి ముందే టాక్ బయటకు వచ్చేస్తుంది.పాజిటివ్ టాక్ వస్తే పర్వాలేదు...అలాకాని పక్షంలో సినిమా ఫుల్ రన్ పై ఆ ప్రభావం పడుతుందన్న గుసగుస వినిపిస్తోంది. వీటన్నింటిని బేరీజు వేసుకునే మేకర్స్ పెయిడ్ ప్రీమియర్లవైపు అభిమానులు డిమాండ్ చేస్తున్నా మొగ్గు చూపడం లేదని టాక్ వినిపిస్తోంది. వాటికి తోడు రివ్యూలు కూడా నెట్టింట వైరల్ గా మారతాయి. సినిమా రివ్యూని ఎవరికి వారే ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ప్రీమియర్ లతో జరభద్రంగా ఉండటమే ఉత్తమం అని కూడా వెనక్కి తగ్గుతూ ఉండొచ్చు. ఏది ఏమైనా రిలీజ్ కి ఇంకా మూడు రోజులు గడువు ఉంది. కాబట్టి అభిమానుల కోరిక మేరకు పెయిడ్ ప్రీమియర్ కి మేకర్స్ అనుమతులు తెచ్చినా ఆశ్చర్య పోనవసరం లేదు. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. సెకెండ్ ట్రైలర్ రిలీజ్ తో ఒక్కసారిగా అంచనాలు ఆకాశాన్నంటడం మొదలైంది. విజువల్ ట్రీట్ ప్రేక్షకుల్ని తప్పక అలరిస్తుందని టీమ్ కాన్ఫిడెంట్ గా ఉంది . మరోవైపు సినిమాకి భారీ ప్రచారం కల్పిస్తూ మంచి బజ్ ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే.

## భీమ్లా నాయక్ హిందీ రిలీజ్ అప్పటికి.?

పవర్ స్టార్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటి లు హీరోలుగా దర్శకుడు సాగర్ కె చంద్ర తెరకెక్కించిన లేటెస్ట్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భీమ్లా నాయక్" కోసం అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు నడుమ రిలీజ్ అయ్యిన ఈ చిత్రం గత ఫిబ్రవరిలో రిలీజ్ అయ్యి భారీ రెస్పాన్స్ ని అందుకొని పవన్ కెరీర్ లో ఒక బిగ్ హిట్ గా నిలిచింది.అయితే ఈ సినిమా రిలీజ్ ని గాను మొదట తెలుగు సహా హిందీ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ కి ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. కానీ తర్వాత పలు కారణాల చేత వాయిదా పడుతూ వచ్చింది. మొన్న ట్రైలర్ లాంచ్ తో హిందీలో రిలీజ్ మళ్ళీ కన్ఫర్మ్ అయ్యిపోయింది అనుకుంటే ఇప్పుడు మళ్ళీ వాయిదా పడింది అన్నట్టు తెలుస్తుంది. అయితే ఇప్పుడు ఈ రిలీజ్ వచ్చే ఏప్రిల్ నెలకి షిఫ్ట్ అయ్యినట్టుగా తెలుస్తుంది. మరి ఏప్రిల్ లో అయినా ఏ డేట్ కి రిలీజ్ అవుతుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com